

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 23, మే 2025 — 16 పేజీలు


# సరస్వతి పుష్కరాలకు వెళ్తొస్తూ ఘోర ప్రమాదం

వివరాలు2లో..

**ఎదురెదురుగా ఢీకొన్న కారు, ఆటో.. ఇద్దరు మృతి, మరో ఇద్దరి పరిస్థితి విషమం**

కాటారం, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లాకాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఆచరించానికి వెళ్తున్న భక్తులు, ఆచరించి వస్తున్న భక్తులకు అనుకోని ప్రమాదం వారి కుటుంబాల్లో విషాదం నింపింది.



## పుష్కరాలకు వచ్చే భక్తులు సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలి..

4లో.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

# సరస్వతి నవరత్న మాలా హారతి అద్భుతం



సరస్వతి పుష్కరాల సందర్భంగా సరస్వతి ఘాట్ వద్ద ప్రతి రోజు సాయంత్రం నిర్వహిస్తున్న సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం అద్భుతంగా కొనసాగుతోందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం పుష్కరాల 8వ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. వర్షంలో తడుస్తూనే మంత్రి, కలెక్టర్, ఎస్పీ, భక్తులు హారతి కార్యక్రమాన్ని వీక్షించారు.

కాళేశ్వరం, ప్రభాతవార్త



వర్షంలో తడుస్తూ హారతిని వీక్షించిన మంత్రి, జిల్లా బాస్‌లు

వివరాలు2లో..


# నిరీక్షణ

## బర్త్, డెత్ సర్టిఫికెట్ల కోసం ప్రజల బాధలు

- అవగాహన లేమితో జనన మరణ రిజిస్టర్లలో నమోదు చేయడం లేదు
- జననం మరణ సర్టిఫికెట్ల కోసం ఆఫీసులో చుట్టూ తిరుగుతున్న వైనం
- జనన మరణ రిజిస్టర్లలో గ్రామపంచాయతీ అధికారులే నమోదు చేయాలి

ములుగు, ప్రభాతవార్త : జనన మరణ ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలు పడరాన్ని పాట్లు పడుతున్నారు. సంబంధిత కార్యాలయ చుట్టూ తిరుగుతూ బర్త్, డెత్ సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జనన మరణ ధ్రువీకరణ పత్రాలపై అవగాహన లేమితో ప్రజలు రిజిస్టర్లలో నమోదు చేయించక పోవడంతో ఇలాంటి పరిస్థితి నెలకొంటుంది. ధ్రువీకరణ పత్రాలు అవసరమైనప్పుడు మాత్రం బాధలు తప్పడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాస్యులు అవగాహన లేమితో జనన మరణ రిజిస్టర్లలో పుట్టినప్పుడు మరణించినప్పుడు నమోదు చేయడం లేదు.

2 లో..







# నిరీక్షణ...

*బర్త్, డెత్ సర్టిఫికెట్‌ల కోసం ప్రజల బాధలు*

*అవగాహన లేమితో జనన మరణ రిజిస్టర్లలో నమోదు చేయడం లేదు*

*జననం మరణ సర్టిఫికెట్ల కోసం ఆఫీసులో చుట్టూ తిరుగుతున్న వైనం*

*జనన మరణ రిజిస్టర్లలో గ్రామపంచాయతీ అధికారులే నమోదు చేయాలి*

**ములుగు, మే 22, ప్రభాతవార్త :** జనన మరణ ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలు పడరాన్ని పాట్లు పడుతున్నారు. సంబంధిత కార్యాలయ చుట్టూ తిరుగుతూ బర్త్, డెత్ సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జనన మరణ ధ్రువీకరణ పత్రాలపై అవగాహన లేమితో ప్రజలు రిజిస్టర్లలో నమోదు చేయించకపోవడంతో ఇలాంటి పరిస్థితి నెలకొంటుంది. ధ్రువీకరణ పత్రాలు అవసరమైనప్పుడు మాత్రం బాధలు తప్పడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాస్యులు అవగాహన లేమితో జనన మరణ రిజిస్టర్లలో పుట్టినప్పుడు మరణించినప్పుడు నమోదు చేయడం లేదు. ఆయా గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీల ద్వారా జనన రిజిస్టర్లలో నమోదు చేయాలి. అలాగే గ్రామంలో ఎవరైనా మరణిస్తే గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా పంచాయతీ కార్యదర్శి వివరాలు తెప్పించుకొని రిజిస్టర్ లో ఏ తేదీన మరణించారో నమోదు చేసుకుంటే ఇలాంటి ఇబ్బందులు ఉండవు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు పిల్లలు పుట్టినప్పుడు ఏ తేదీన పుట్టారు, ఇంటి వద్ద పుట్టారా? లేక ఆసుపత్రిలో పుట్టారా? అనే వివరాలను జనన రిజిస్టర్లు నమోదు చేయించాలి. అలాగే ఎవరైనా మరణిస్తే వారి వివరాలను మరణ రిజిస్టర్లు నమోదు చేయించాలి. అయితే ప్రజలకు పుట్టిన వివరాలను మరణించిన వివరాలను గ్రామపంచాయతీలో ఉన్న జననం మరణ రిజిస్టర్లలో నమోదు చేయించకపోవడంతో అవసరమైనప్పుడు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులకు పుట్టిన తేదీ సర్టిఫికెట్ కోసం కొన్ని సందర్భాల్లో గ్రామ పంచాయతీ ద్వారా తీసుకోలేని పరిస్థితి ఉంది. అలాంటప్పుడు మీ సేవ ద్వారా ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల ధ్రువీకరణతో పుట్టిన తేదీ కోసం రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసు కోవాల్సి వస్తుంది. అలాగే ఆస్తుల మార్పిడి కోసం తండ్రి మరణిస్తే అతని లీగలేర్ (ఫ్యామిలీ మెంబర్స్) సర్టిఫికెట్ కోసం సంబంధిత వ్యక్తి యొక్క మరణ ధ్రువీకరణ పత్రం అవసరం అవుతుంది. అలాంటి సందర్భంలో మీ సేవ ద్వారా ఇద్దరు ప్రభుత్వం ఉద్యోగుల ధ్రువీకరణ తో ఆర్డీవోకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగుల సంతకాల కోసం గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగు లు తెలిసినవారు స్థానికంగా ఉండి సంతకాలు చేసేందుకు సందేహించడం లేదు. కానీ చాలామంది ప్రభుత్వ ఉద్యోగులు తమకు ఎందుకులే అంటూ సంతకం చేయలేక దాటవేస్తూ ఉండడంతో సంతకం కోసం తిరగరానిచోట తిరుగుతున్నారు. పుట్టిన తేదీ మరణించిన తేదీల సర్టిఫికెట్ల కోసం, మీసేవ దరఖాస్తు చేసుకునేందుకు కొంత రుసుము సైతం చెల్లించాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాలలో అత్యవసరమైనప్పుడు ప్రజలు నిస్సహాయ స్థితిలో దళారుల ద్వారా అధికారులను ఆశ్రయించి ఎంతో కొంత ముట్టజెప్పి ధ్రువీకరణ పత్రం తీసుకోవాల్సి వస్తుంది. ఇలాంటి పరిస్థితి నీ అధిగమించాలంటే ఆయా గ్రామాలలో అంగన్వాడీ టీచర్ల ద్వారా గ్రామపంచాయతీ సిబ్బంది పిల్లల పుట్టిన వివరాలను ఎప్పటికప్పుడు తెప్పించుకొని రిజిస్టర్లో నమోదు చేయించుకోవాలి. అలాగే గ్రామంలో ఎవరైనా మరణిస్తే గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా వివరాలు తెప్పించుకొని ఏ తేదీన మరణించాడో ఆ వివరాలను జననం మనల్ని రిజిస్టర్లో నమోదు చేయిస్తే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ విషయంపై ఫోకస్ చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# సరస్వతి నవరత్న మాలా హారతి అద్భుతం

## 8వ రోజు కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు.. వర్షంలో తడుస్తూ హారతిని వీక్షించిన మంత్రి, జిల్లా బాస్‌లు



కాళేశ్వరం, మే 22, ప్రభాతవా సరస్వతి పుష్కరాల సందర్భంగా సరస్వతి ఘాట్ వద్ద ప్రతి రోజు సాయంత్రం నిర్వహిస్తున్న సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం అద్భుతంగా కొనసాగుతోందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం పుష్కరాల 8వ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. వర్షంలో తడుస్తూనే మంత్రి, కలెక్టర్, ఎస్పి, భక్తులు హారతి కార్యక్రమాన్ని వీక్షి ంచారు. ఈ సందర్భంగా మంత్రి సరస్వతి మాతకు ఘనంగా హారతి ఇచ్చి పుష్కరాల పవిత్రతను, మహాత్మ్యతను వివరించేందుకు ప్రతి రోజు కాశి పండితులచే ఘనంగా సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భక్తులు హారతి కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో సరస్వతి దేవిని దర్శించుకుంటున్నారని అన్నారు. పుష్కరాల నిర్వహణపై మంత్రి శ్రీధర్ బాబు జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలను విజయవంతంగా నిర్వహిస్తున్న అధికారులను అభినందించారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ పుష్కరాల నిర్వహణకు కృషి చేస్తున్నందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలందరిలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించే విశిష్ట కార్యక్రమం అని మంత్రి పేర్కొన్నారు. సరస్వతి పుష్కరాలు మే 26వ తేదీ వరకు కొనసాగనున్న నేపథ్యంలో భక్తులు పెద్దఎత్తున తరలివచ్చే అవకాశం ఉందని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు రాకుండా చర్యలు చేపట్టిన జిల్లా అధికారులకు అభినందన

**కాళేశ్వరం, మే 22, ప్రభాతవార్త** వర్షం కారణంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేపట్టిన చర్యలు భేష్ అని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను, ఎస్పి కిరణ్ ఖరే ను అభినందించారు. గురువారం కాళేశ్వరం వచ్చిన ప్రిన్సిపల్ సెక్రటరీ వర్షం వల్ల పుష్కర స్నానాల కు వచ్చే భక్తులకు ఇబ్బంది రాకుండా చేసిన ఏర్పాట్లు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..బుధవారం కాళేశ్వరంలో కురిసిన అకాల భారీ వర్షం కారణంగా రహదారులు బురదమయమై, సరస్వతీ పుష్కరాల సందర్భంగా వచ్చే భక్తులకు రవాణా, పార్కింగ్, ట్రాఫిక్ సౌకర్యాలలో తాత్కాలిక ఇబ్బందులు తలెత్తాయి. ఈ పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మరియు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు పార్కింగ్ కు ఇబ్బంది రాకుండా పరిస్థితిని సమీక్షి ంచి, బురద మయమైన ప్రాంతాలలో వాహనాల రవాణాకు ఇబ్బందులు లేకుండా చేపట్టిన చర్యలను ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అభినందించారు. తాత్కాలిక బస్ స్టాండ్ నుండి సరస్వతీ ఘాట్ వరకు మరియు దేవాలయ పరిసరాల వరకు భక్తులకు ఉచిత షటిల్ బస్ సేవలను పునరుద్ధరించి, భక్తులకు ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకున్నందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శైలజా రామయ్యర్ జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీని, జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. భక్తుల సౌకర్యం కోసం తీసుకున్న చర్యలు అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. భక్తులు ఉచిత రవాణా సేవలను సద్వినియోగం చేసుకుని పుష్కరాలను శాంతియుతంగా, సౌకర్యవంతంగా నిర్వహించాలని ఆమె సూచించారు.





# సరస్వతి పుష్కరాలకు వెళ్ళొస్తూ ఘోర ప్రమాదం

## ఎదురెదురుగా ఢీకొన్న కారు, ఆటో..

## ఇద్దరు మృతి, మరో ఇద్దరి పరిస్థితి విషమం



**కాటారం, మే 22, ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఆచరించానికి వెళ్తున్న భక్తులు, ఆచరించి వస్తున్న భక్తులకు అనుకోని ప్రమాదం వారి కుటుంబాల్లో విషాదం నింపింది. ఈ సంఘటన గురువారం కాటారం టూ భూపాలపల్లి జాతీయ రహదారి మధ్యలో జరగ్గా ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి.. వారి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం క్షతగాత్రులను వరంగల్లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఇక పూర్తి వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం వరికోలుపల్లి గ్రామానికి చెందిన ఓ కుటుంబం సరస్వతి పుష్కర స్నానం కోసం ఆటో లో కాళేశ్వరం వెళ్తున్నారు. అలాగే హైదరాబాద్ కు చెందిన మరో కుటుంబం కారులో కాళేశ్వరం పుష్కర స్నానం ఆచరించి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ నేపథ్యంలో కాటారం మండలం లోని మేడిపల్లి, భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ మధ్యలో రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. కాగా ఈ ఘటనలో ఆటో లో ప్రయాణిస్తున్న పది మంది వ్యక్తుల్లో రజిత(32), విష్ణు(20)లు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. అలాగే కారులో ప్రయానిస్తున్న మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్ లో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎంకు తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న కాటారం పోలీసులు దర్యాప్తు పడుతున్నారు.

# పుష్కరాల్లో కొనసాగుతున్న భక్తుల రద్దీ

## వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పునీతులవుతున్న భక్తజనం..

## కాళేశ్వరంలో కొనసాగుతున్న సరస్వతి పుష్కరాలు..

**కాళేశ్వరం, మే 22, ప్రభాతవార్త** సరస్వతి పుష్కరాల్లో 8వ రోజు భక్తుల రద్దీ కొనసాగుతోంది. సరస్వతి నదీ పుష్కర మహోత్సవాల్లో భాగంగా గురువారం 8వ రోజు ఘనంగా కొనసాగుతోంది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున మన రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చి పుష్కర స్నానాలు ఆచరిస్తున్నారు. పుణ్యస్నానాలు, ప్రత్యేక పూజలు, హారతులతో ఘాట్‌ల పరిసరాలు భక్తిశ్రద్ధలతో మార్మోగుతున్నాయి. భక్తులు అమ్మవారి దర్శనార్థం బారీ క్యూలైన్లలో నిలబడి భక్తిని చాటుకుంటున్నారు. పుష్కర స్నానానికి భద్రతా దళాలు, పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది సహా వాలంటీర్లు సమర్థంగా సేవలందిస్తున్నారు. భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, అధికారులు అదనపు ఏర్పాట్లు చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణ, నీటి సరఫరా, వైద్య సహాయ కేంద్రాలు, విస్తృతంగా అందుబాటులో తెచ్చారు. పుష్కరాల ముగింపుకు ఇంకా 4 రోజులు సమయం ఉన్నందున భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో యంత్రాంగం అన్ని ఏర్పాట్లు లో నిమగ్నమయ్యారు. భక్తులు పుష్కరాల్లో పాల్గొనాలని, సూచించిన మార్గదర్శకాలను పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విజ్ఞప్తి చేశారు.





# పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ప్రారంభం

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం మే 22 :*

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో దోస్త్ వాలంటరీ హెల్ప్ లైన్ సెంటర్ ను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమోళి ప్రారంభించారు. ఈ దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ 202526 విద్యాసంవత్సరంలో అమ్మాయిలకు రిజిస్ట్రేషన్ చేయడం,తమ డిగ్రీ అడ్మిషన్ ప్రక్రియను సులభతరం చేయడానికి,అడ్మిషన్ లలో ఎదురయ్యే టెక్నికల్ మరియు ఇతర సమస్యలను తొలగించడానికి, తమ ఇంటర్ హాల్ టికెట్ వివరాలు తెలుసుకోవడం,ఇంటర్ బోర్డు కాకుండా ఇతర విద్యా సంస్థలలో చదివిన విద్యార్థినుల అప్లికేషన్ లు స్వీకరించడము,రెడ్ చానెల్ స్టూడెంట్ వెరిఫికేషన్ చేయడం,ఆధార్ లోని తప్పులు,క్యాస్ట్ మిస్ మాచ్ మొదలగునవి పరిష్కరించ బడుతాయి.ఈ హెల్ప్ లైన్ సెంటర్ విద్యార్థినులకు ఎంతో ఉపయోగ పడుతుందని, ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమోళి తెలియజేశారు. ఇంకా ఈకార్యక్రమంలో కళాశాల దోస్త్ కో ఆర్డినేటర్ డా. డి.సురేష్ బాబు,, వైస్ ప్రిన్సిపాల్ డా. జి.సుహాసిని,అధ్యాపకులు డా. కె.శ్రీనివాస్,డా.జి.రాజిరెడ్డి,బి.స్వర్ణలత, టి. అరుణ మరియు ఎం.డి.రఫీ బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# వెల్ఫేర్ కమిటీలను వెంటనే రద్దు చేయాలి

## టీఎంయూ జనరల్ సెక్రెటరీ ఇ. అశ్వద్ధామరెడ్డి

*మే 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

గత కొద్ది రోజుల క్రితం ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ( అశ్వద్ధామరెడ్డి నాయకత్వంలో ) జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసిన సందర్భంలో వారం రోజులలో కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చి తిరిగి ఈనెల 27న ఆర్టీసీ కళాభవన్ లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోల నుండి వెల్ఫేర్ కమిటీల తో సమావేశం ఏర్పాటు చేస్తూ సర్కులర్ జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ ఇ. అశ్వద్ధామరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఒకవైపు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామంటూ, యూనియన్లను కూడా అనుమతిస్తామంటూనే మరోవైపు ఈ విధంగా వెల్ఫేర్ కమిటీ మెంబర్ లతో మీటింగ్ నిర్వహించడాన్ని దుర్మార్గమైన చర్యగా ఖండిస్తున్నామని అశ్వద్ధామ రెడ్డి అన్నారు. వెంటనే రవాణా శాఖ మంత్రి చొరవ తీసుకొని వెల్ఫేర్ కమిటీ సమావేశాన్ని వెంటనే నిలిపివేసి అన్ని యూనియన్ల నాయకులను పిలిచి సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. లేనిపక్షంలో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వం మరియు మేనేజ్మెంట్ బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ విషయంలో అన్ని యూనియన్ల నాయకులు కార్మికులు సహకరించాలని ఒక ప్రకటనలో కోరారు.



# జీవజాతి పరిరక్షణకు పాటుపడదాం, జీవవైవిద్యాన్ని కాపాడుదాం

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం మే 22 :*

స్థానిక ఏవివి జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ జీవవైవిద్య దినోత్సవం సందర్భంగా చెట్లను నాటి మరియు వాటి పరిరక్షణ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ప్రారంభించి మాట్లాడుతూ ప్రకృతిలో ఏ జీవి ఒంటరిగా జీవించలేదని కావున ప్రకృతితో సామరస్యం తోనే సృష్టి సుస్థిర అభివృద్ధి జరుగుతుందని మానవుని అత్యాశ ,దురాశ ,వికృత చేష్టలతో సకల జీవరాసులలో తో సందడిగా ఉన్న సృష్టి ఆందోళనలతో అల్లోకొల్లల మైపోయితుందని, పచ్చదనంతో పరిడవిలే ప్రకృతి అందాలు కనుమరుగై, భూతాపంతో ధరిత్రి మొత్తము దారుణంగా వేడెక్కిపోతుందని, భవిష్యత్ తరాల మనుగడ కోసం పర్యావరణ పరిరక్షణ చర్యలు ప్రతి ఒక్కరూ చేపట్టాలని ఇందులో భాగంగా



మొక్కలను పెంచి కాపాడాలని అంతరించిపోతున్న జీవజాతి పరిరక్షణకు పాటుపడి జీవవైవిద్యాన్ని కాపాడాలని ఈ సందర్భంగా కోరారు.కాలాలన్నీ గతి తప్పిపోయి ప్రకృతి విలయతాండవం చేయడం మానవుని స్వయంకృపరాధమే నివాసం మరియు ఆహారం కోసం పచ్చని చెట్లను నరకడం వల్ల ఆక్సిజన్ కరువై అలమటిస్తున్నాం, వాహనాల పొగ, ప్లాస్టిక్ అండ్ ఎలక్ట్రానిక్ వ్యర్ధాల కాలుష్యము మరియు భూతాపంతో హిమనీ నదాలు కరిగి కన్నీరుగా ప్రవహిస్తున్నాయి ఇవన్నీ మానవజాతి మనుగడకే తీరని చేటు చేస్తున్నాయన్నారు.

# విద్యుదాఘాతంతో వృద్ధురాలు మృతి

*తరిగొప్పుల, మే 22 ప్రభాతవార్త :*

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్తో ఓ వృద్ధురాలు మృతి చెందగా, తన మూడేళ్ల మనుమరాలు తీవ్ర గాయలైన ఘటన తరిగొప్పుల మండలపరిధిలోని అంకుశాపురం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు, ఎస్సై శ్రీదేవి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొంక పోచవ్వ (70) తన ఇంటి ముందు ఇళ్ళైన పసునూరి ఉపేందర్ ఇంటి వెనుకాల కూర్చొని మనుమరాలు యోగిత (3)ను ఆడిస్తుండగా, ఉపేందర్ ఇల్లు కొద్దిరోజుల నుండి విద్యుత్ సమస్యతో షాట్ సర్క్యూట్కి గురవుతుందని, ఈవిషయం తెలియక ఉపేందర్ ఇంటి ఇనుప చువ్వలను పోచవ్వ తాకడంతో వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందిందని, కాగా, తన వద్దనే ఉన్న చిన్నారి యోగితకు తీవ్రగాయాలు కాగా చికిత్సనిమిత్తం జనగామలోని ఎంసిఎచ్కు తరలించగా పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలిపారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# విద్యుత్ షాక్తో బాలుడి మృతి

*బచ్చన్నపేట, మే 22 ప్రభాతవార్త :*

విద్యుత్ షాక్తో బాలుడుమృతి చెందిన సంఘటన బచ్చన్నపేట మండలకేంద్రంలో చోటు చేసుకుంది. బచ్చన్నపేట మండల కేంద్రంలోని పాత ఇనుప దుకాణం వ్యాపారి ఎండి జామలుద్దిన్ చెల్లెలు హైదరాబాదు జిల్లాలోని ముషిరాబాద్కు చెందిన దావుద్ అలి, అలితాబేగాల ముదోకుమారుడైన ఎండి.అస్సాద్(15) కుటుంబసమేతంగా పాత ఇనుప దుకాణం వ్యాపారి జామలుద్దిన్ అక్క కుమార్తె వివాహానికి బచ్చన్నపేట మండల కేంద్రానికి వచ్చారు. ఈక్రమంలో అస్సాద్ తన మామ అయిన జామలుద్దిన్ ఇంటికి స్నానం చేయడానికి వెళ్లి నీళ్ళు రాకపోవడంతో ఇంటిపై ఉన్న వాటర్ ట్యాంక్ నీళ్ళను చూడడానికి వెళ్ళి వాటర్ ట్యాంక్లోని నీటిని చూస్తున్న క్రమంలోనే నీళ్ళట్యాంక్పై ఉన్న 11కెవి విద్యుత్ తీగ మృతుడి మేడకు తగలడంతో బాలుడు అస్సాద్ అక్కడక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి ఎస్ఐ ఎస్.కె హమీద్ చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# నేరాలు-దారుణాలు

# ఎల్కతుర్తిలో పిచ్చికుక్క దాడి...

## కుక్కలపై అప్రమత్తంగా ఉండాలి

## .వైద్య అధికారి..వడ్డేపల్లి .శ్రీనాద్

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో గురువారం రోజున మండల కేంద్రములో పిచ్చికుక్కలు ప్రజలను దాడిచేసిన ఘటనలో దాదాపు 12 మ్నదిని గాయపర్సిన ఘటన భాదాకరమని వైద్య అధికారి శ్రీనాథ్ అన్నారు.



గ్రామస్తుల పై హటత్తుగా ఒ పిచ్చికుక్క దాడి చేసి 12 మ్నదిని గాయ పర్సిన సంఘటన చోటు చేసుకుంది వారిలో బొజ్జ బ్లెసీనా, అంబాల రాజనర్సు, తంగెళ్లపల్లి ప్రమీల, ఈసంపల్లి ఐలయ్య, మహ్మద్ యాకూబీ, రోషన్ కుమార్, జంగం గణేష్, గోరంటాల రాజమ్మ, మరో గుర్తు తెలియని వ్యక్తి ని కర్సి తీవ్రంగా గాయ పర్సిందిఈ సంఘటనలో ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేసిందని అన్నారు....పిచ్చికుక్కల పై అప్రమత్తంగా ఉండాలి వైద్య అధికారి వడ్డేపల్లి శ్రీనాథ్. ఈ సందర్భంగా శ్రీనాథ్ మీడియాతో మాట్లాడుతూ మండల కేంద్రములో కుక్కల దాడిలో గాయపడిన ఘటన భాదాకరమని వాటి పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చూసించారు మండల కేంద్రం లో కుక్కలకు కోతులకు సంబంధించిన వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నాయనిఈ సందర్భంగా వారన్నారు....

# అదృశ్యమైన వ్యక్తి శవంగా ప్రత్యక్షం

## ఇచ్చిన అప్పు అడిగినందుకు హత్య

## గుండెంగలో దారుణం

*గూడూరు, మే 22, ప్రభాతవార్త*

కనిపించకుండా పోయిన వ్యక్తి ఓ పాడుబడిన బావిలో శవంగా ప్రత్యక్షమైన సంఘటన మండలంలోని గుండెంగ ప్రాంతంలో సంచలనం రేపింది. ఇచ్చిన అప్పు అడుగుతున్నాడన్న కోపంతో సమీప బంధువులే పథకం ప్రకారం హత్య చేసి బావిలో వేసిన పరిస్థితిపై గ్రామంలో కొంత ఉద్రిక్తతకు దారితీసింది. దీంతో పోలీసలు రోజంతా ఆ ప్రాంతంలో ఉండి ఎలాంటి గొడవలు జరగకుండా పర్యవేక్షించారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని గుండెంగ శివారు పంతుల్యతండాకు చెందిన తేజావత్ భద్రు (40) దారుణ హత్యకు గురయ్యాడు. భద్రు ఈనెల 20 సాయంత్రం నుండి కనిపించడం లేదంటూ ఆ తెల్లవారి అతని భార్య నీల గూడూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తుకు ఉపక్రమించారు. కాగా గురువారం ఉదయం పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు భద్రు మృతదేహం గుండెంగ గ్రామ సమీపంలోని ఓ పాడుపడిన బావిలో పడి ఉన్నట్లు తెలియడంతో పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్లి జెసిబి సహాయంతో మృతదేహాన్ని బయటకు తీయించి పోస్టు మార్టం నిమిత్తం నర్సంపేట మార్చురికి తరలించారు. మృతదేహాన్ని తరలించే సమయంలలో భద్రు కుటుంబ సభ్యులు, బంధువులు కొద్దిసేపు అడ్డుకున్నారు. అతని మృతికి కారణమైన వారిని వెంటనే అరెస్టు చేయాలంటూ డిమాండ్ చేసారు. పోలీసులు కలుగజేసుకొని వారిని శాంతపరచిన అనంతరం మృతదేహాన్ని అక్కడి నుండి తరలించారు. ఇచ్చిన అప్పు అడుగుతున్నాడన్న కోపంతో అదే ప్రాంతానికి చెందిన భద్రు సమీప బంధువులు ఒక పథకం ప్రకారం ఈనెల 20 రాత్రే అతనిని హతమార్చి బావిలో పడేసారని, అతని ద్విచక్రవాహనాన్ని కూడా సమీపంలోనే పడేసారని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదిలా ఉండగా మిస్సింగ్గా నమోదైన కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తు జరుపుతున్నట్లు గూడూరు సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్రెడ్డిలు తెలిపారు.

## శంభునికుంట కట్ట మరమ్మత్తు పనులు ప్రారంభం



నెక్కొండ, మే 22, ప్రభాతవార్త

నెక్కొండ మండల నెక్కొండ తండ గ్రామంలో శంభునికుంట కట్ట మరమ్మత్తు పనులను గురువారం టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో చెరువుల యొక్క కట్ట తెగకుండా నీటి నిలువల సామర్థ్యం పెంచడానికి రైతులకు పంటలకు నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, చల్ల పాపిరెడ్డి, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, వరంగల్ జిల్లా ఎన్ఎస్‌యుఐ డబ్ల్యూ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్, అప్పారావుపేట మాజీ ఎంపిటిసి మచ్చ వీరన్న, నెక్కొండ తండా గ్రామ అధ్యక్షులు బానోతు శ్రీకాంత్ మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ప్రాథమిక విద్య అభివృద్ధి ఉపాధ్యాయుల బాధ్యత

నర్సంపేట, మే 22, ప్రభాతవార్త

పాఠశాలలో ప్రాథమిక విద్య అభివృద్ధే ఉపాధ్యాయులు లక్ష్యంగా చేసుకొని విధులు నిర్వర్తించాలని ఎల్ఎఫ్ఎల్ జిల్లా ఏఎంవో సుజన్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు అయిన గురువారం ఆయన శిక్షణ సెంటర్‌ను తనిఖీ చేసి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు అందరికి ప్రభుత్వం చేపడుతున్న వృత్యంతర శిక్షణలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు బాషపై పట్టుసాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాసుల రవికుమార్, సెంటర్ ఇంచార్జి సిహెచ్ ఐలయ్య, ఎంఇవో కే.సారయ్య పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించాలి

దుగ్గొండి, మే 22, ప్రభాతవార్త




విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించాలని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో గురువారం ఉపాధ్యాయుల శిక్షణ మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో అతి గొప్ప వృత్తి అని తరగతి నుండి విద్యార్థులను బావిభారత పౌరులుగా తీర్చిదిద్దే మహోన్నత వ్యక్తి ఉపాధ్యాయులన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యను బలోపేతం చేసేందుకు శిక్షణ తరగతులు అన్నారు. వృత్తిబోధన నైపుణ్యం మెరుగుపరుచుకొని ఉపాధ్యాయుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, జ్యోతిలక్ష్మి, రఘుపతి, శ్రీనివాస్, రాజయ్య, శ్రీ.విద్య, రామకృష్ణ, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు



దుగ్గొండి, మే 22, ప్రభాతవార్త

ఎరువుల షాపు యజమానులు నకిలి విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రూరల్ సిఐ సాయిరమణ, నర్సంపేట ఏడిఏ దామోదర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మండల కేంద్రంలో గురువారం వ్యవసాయ శాఖ పోలీసుల ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ ఫెస్టిసైడ్ సీడ్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టాక్ రిజిస్టర్ రషీదు పుస్తకాలను పరిశీలించారు. రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కేసు నమోదు చేస్తామన్నారు. రైతులు, ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసే ముందు తప్పకుండా రషీదులు ఇవ్వాలన్నారు. షాపుల ముందు ధరల పట్టిక రాయాలన్నారు. కాలం చెల్లిన ఎరువులు విత్తనాలు రైతులకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీలో స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు, ఏవోలు కృష్ణకుమార్, మాధవి, గోపాల్‌రెడ్డి, ఏఈవో వైజయంతి పాల్గొన్నారు.

# రైతుల కష్టాన్ని దోచుకుంటున్న కాంగ్రెస్ నాయకులు: మాజీ ఎమ్మెల్యే పెద్ది

ఖానాపురం, మే 22, ప్రభాతవార్త

రైతుల కష్టాన్ని కాంగ్రెస్ నాయకులు దోచుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం ఖానాపురం మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్లాల వద్ద రైతులు పడుతున్న కష్టాన్ని చూస్తుంటే కళ్లకు నీళ్లు వస్తున్నాయన్నారు. భారీ వర్షంతో కల్లాలు పూర్తిగా జలమయమై 24గంటలు గడుస్తున్న ఇటువైపు అధికారులు గానీ గెలిచిన ఎమ్మెల్యేగాని రైతులను పరామర్శించకపోవడం దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక అటు పాలనపై ఇటు రైతుల ధాన్యం కొనుగోలుపై చిత్తశుద్ధి లేదన్నారు. కొనుగోలు కేంద్రాలు కాంగ్రెస్ నాయకులకు కమిషన్ల అడ్డాగా మార్చి రైతులను నిండా ముంచుతున్నారన్నారు. తడిసిన మరియు మొలకెత్తిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేపట్టాలన్నారు. వర్షాలు ముందస్తుగా వస్తున్నావని సమాచారం ఉన్నప్పటికీ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయకపోవడంతో నేడు రైతులు



నష్టపోయే పరిస్థితి ఏర్పడింది ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమన్నారు. జూట మాటలకే పరిమితమైందన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయిందన్నారు. వడగండ్ల వర్షం అకాల వర్షాలతో ఇప్పటికే 50శాతం పంట రైతుల నష్టపోయారన్నారు. ప్రభుత్వం అధికార యంత్రాంగం వైఫల్యంతో రైతులు కల్లాల్లో ఆరబోసిన ధాన్యంతో నిండా మునిగారన్నారు. 420 హామీల్లో తడిసిన ధాన్యం సైతం కొంటామని నేడు చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. రైతులు పండించిన ధాన్యంలో బస్తాకు ఐదు కేజీల కోత విధిస్తూ, ఒక క్వింటాకు 10 నుంచి 12 కిలోల ధాన్యాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మిల్లర్లు సిండికేట్లుగా మారి రైతుల సొమ్మును కష్టాన్ని పంచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖానాపురం మండల వ్యాప్తంగా కొనుగోలు ప్రక్రియ ప్రారంభమై నెల రోజులు కావస్తున్న కనీసం 50శాతం ధాన్యాన్ని కొనుగోలు చేయయపోవడం చూస్తుంటే ప్రభుత్వ అసమర్థత స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. ఇంతవరకు మండల స్థాయిలో అధికారులు గానీ అధికార పార్టీ నాయకత్వం గానీ స్థానిక ఎమ్మెల్యేగాని తడిసిన ధాన్యాలను పరిశీలించకపోవడం శోచనీయమన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు గానీ మయిచేర్ మిషన్లు గాని మౌలిక వసతులను గాని కల్పించకపోవడంతో రైతుల ధాన్యం తడిసి ముద్దయిందన్నారు. ఎలాంటి తరుగు లేకుండా మద్దతు ధరకు తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ మండల క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ప్రత్యేక రుణపథకాలు



నర్సంపేట, మే 22, ప్రభాతవార్త

రైతులకు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలపై ప్రత్యేక శ్రద్ధ చూపితే బ్యాంకు రుణాలు అందిస్తామని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ గంటి కమలాకర్ అన్నారు. గురువారం బ్యాంకులో అగ్రికల్చర్ రైస్ ప్రచారం-వరి మిల్లులు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ప్రత్యేక రుణ పథకాలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవసాయ రంగ అభివృద్ధిని లక్ష్యంగా తీసుకొని అగ్రికల్చర్ రైస్ పేరిట రాష్ట్ర వ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వరి మిల్లులు, తడి, పొడి, ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజీలు, ట్రేడింగ్, ప్యాకింగ్, ఇతర వ్యవసాయ ఆధారిత చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు తక్కువ వడ్డీరేటుతో ప్రత్యేక రుణాలు మంజూరి చేయబోతుందన్నారు. వ్యవసాయ రంగానికి విలువ జోడించే పరిశ్రమల ప్రోత్సాహంతో రైతులకు మెరుగైన ధరలు ఉపాధి అవకాశాలు అందుతాయని అందుకే ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈ సదస్సులో బ్యాంక్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ ఏ.మహేష్, బ్రాంచి మేనేజర్ జి.బాలాజీ, ఫీల్డ్ ఆఫీసర్ సుశాంక్, ఎమ్మెల్సీ, ఎఎల్‌సిహెచ్‌తో పాటు రైస్‌మిల్లర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రవీందర్, ఇరుకు కోటేశ్వర్, కిరాణవ వర్తక సంఘం అధ్యక్షుడు దాసరి నర్సింహరెడ్డి, బ్యాంకు మిత్ర అడ్డగట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టం నీటిపాలు -ఆదుకోవాలని రైతుల వేడుకోలు



చెన్నారావుపేట, మే 22, ప్రభాతవార్త

కష్టపడి పండించిన పంట నీటిపాలు కావడంతో రైతన్నలు లబోదిబోమంటున్న సంఘటనలు మండలంలో కనిపిస్తున్నాయి. రెండు రోజులుగా కురిసిన భారీ వర్షంతో పలు గ్రామాల్లో వరి ధాన్యం తడిచి ముద్దయిపోయింది. ఇప్పటికే వరి కోతలు మొదలై చివరి దశకు చేరుకున్నాయి. అలాగే పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రాశులుగా పోసి ఉన్నారు. తిమ్మరాయినిపహాడ్, పాపయ్యపేట, చెన్నారావుపేట, ఎల్లాయిగూడెం, ముగ్దుంపురం, అక్కల్‌చెడ పలు గ్రామాల్లో ఎక్కడ చూసిన ధాన్యం రాశులే కనిపిస్తున్నాయి. రెండు రోజులుగా కురిసిన వర్షాలకు నీళ్లు చేరి ధాన్యం తడిచిపోయింది. ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. తిమ్మరాయినిపహాడ్, చంద్రుతండ సమీపంలో రాయన్న అనే రైతు వరి ధాన్యం పూర్తిగా నీటి ముంపుకు గురైంది. అట్టి ధాన్యాన్ని తీసి ఆరబెట్టేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. కాగా వర్షాలతో పంటలు దెబ్బతిన్నందున నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు రైతులు వేడుకుంటున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి

### -ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి



నల్లబెల్లి, మే 22, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. నల్లబెల్లి జెడ్పిహెచ్ఎస్‌లో గత మూడు రోజులుగా జరుగుతున్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణకు గురువారం ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రామ్‌లో నూతన సాంకేతికను ఉపయోగించుకుని విద్యార్థుల ప్రగతి అభ్యున్నతికి కృషి చేయాలని అన్నారు. ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలను 100శాతం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఉద్యోగులకు రావాల్సిన ఐదు డీఏల్లో కనీసం రెండు డీఏలు ఇప్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో ఎస్జీటీ ఉపాధ్యాయులకు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల సాధనకు నిరంతరం ప్రభుత్వంతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం నల్లబెల్లి ఎంఈవో ఎం.అనురాధ శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీలు సతీష్ కుమార్, బద్రీనాథం, లింగమూర్తి, భిక్షపతి, వేణుగోపాలా చారి, రాజిరెడ్డి, శ్రీనివాస్, నాగరాజులతో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

చెన్నారావుపేట, మే 22, ప్రభాతవార్త

ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా మానిటరింగ్ అధికారి సుజన్ తేజ అన్నారు. స్థానిక ముగ్దుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రభుత్వ ప్రాథమిక టీచర్లకు కొనసాగుతున్న వృత్యంతర శిక్షణా శిబిరాన్ని జిల్లా అధికారి గురువారం సందర్శించారు. శిక్షణ ఎలా నిర్వహిస్తున్నారో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంటుందన్నారు. పోటీపడి విద్యను అందిస్తూ వారిని ఉత్తములుగా తీర్చిదిద్దాలన్నారు. పాఠశాల నిర్వాహణ విద్యాబోధన పలు అనేక అంశాలపైన వారికి సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో బైరి సరళ, రిసోర్స్ పర్సన్‌లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది, సిఆర్పిలు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి.....

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ

ప్రభాతవార్త సుబేదారి:

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన కమ్యూనిటీ మధ్యవర్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల సేవలను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం న్యాయమూర్తి వరంగల్లోని దయానంద్ కాలనీ మరియు శంభునిపేట లోని పోతన గ్రంథాలయం లలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ "కుటుంబ సభ్యుల మధ్య గాని, ఇద్దరు వ్యక్తుల మధ్య గాని మధ్య వచ్చే వివిధ రకాల తగాదాలను కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. న్యాయ రంగానికి సంబంధించిన సంస్థలు కాకుండా కమ్యూనిటీ మీడియేటర్లతో వివాదాలను పరిష్కరించడానికి గల కారణాన్ని న్యాయమూర్తి వివరించారు. కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లలో న్యాయమూర్తులు ఉండరు కాబట్టి అక్కడ ఒకవేళ వివాదం పరిష్కారం కానట్లయితే తిరిగి వివాదం కోర్టుకి వచ్చినప్పుడు కమ్యూనిటీ మీడియేటర్ల ముందు వ్యక్తులు మాట్లాడిన అంశాలు కోర్టుకు తెలియదు కాబట్టి నిస్పాక్షి కమైన తీర్పు వెలువరించటానికి అవకాశం ఉంటుంది. అందువల్ల వివాదంలో ఉన్న వ్యక్తులు కమ్యూనిటీ మీడియేషన్ వ్యవస్థలను నిర్భయంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ మీడియేషన్ విధానంలో శిక్షణ పొందిన మధ్యవర్తులు ఆయా కమ్యూనిటీలకు సంబంధించిన పెద్దవారై ఉంటారు కాబట్టి వారి అనుభవంతో వివాదాలను పరిష్కరిస్తారని ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఈ విధంగా కమ్యూనిటీ మీడియేషన్ లో పరిష్కారమైన వివాదాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా లోక్ అదాలత్ అవార్డు జారీ చేయిస్తామన్నారు. ఈ అవార్డుకి అప్పీలు ఉండదని ఇది అంతిమమైన తీర్పు అని అన్నారు. కమ్యూనిటీ మీడియేషన్ లో వివాదాన్ని తీసుకురావడానికి కానీ పరిష్కరించుకోవటానికి కానీ ఎటువంటి ఖర్చు ఉండదని అచ్చటి సేవలు అన్ని ఉచితమేనని న్యాయమూర్తి తెలిపారు. వివాదంలో ఉన్న ఇరుపక్షాల వారితో సహృద్భావ వాతావరణంలో మాట్లాడి, వారి అంగీకారంతోనే రాజీకి ప్రయత్నిస్తారని అన్నారు. ఈ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లలో సేవలు అందించిన మధ్యవర్తులను కోర్టులలో సాక్షానికి పిలవరాదని, మధ్యవర్తిత్వానికి సంబంధించిన అంశాలు గోప్యంగా ఉంచబడతాయని ఆమె భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి ఎం.సాయికుమార్, ఆయా ప్రాంతాల కమ్యూనిటీ మీడియేటర్లు పాల్గొన్నారు.






# గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,

## నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

రాయపర్తి ప్రభాతవార్త మే 22

నేడు రాయపర్తి మండలం, మొరిపిరాల గ్రామంలో నూతనంగా సిసి రోడ్ పనులనూ స్థానిక ప్రజలతో కలిసి టెంకాయ కొట్టి ప్రారంభించిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి. కార్యక్రమంలో పాల్గొ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి.అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సురక్షి త మంచినీటి వాటర్ ప్లాంట్ ను స్థానిక నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ప్రారంభించిగౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి పాల్గొన్న ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రెడ్డి.అనంతరం శివరాంపురం గ్రామస్తుల ఆహ్వానం మేరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ దుర్గామాత ఉత్సవాలలో స్థానిక నాయకులతో కలిసి,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్న గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ఎవరికి ఏ సమస్య ఉన్న నేరుగా తన వద్దకు తీసుకురావాలని అన్నారు, రోడ్డు నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నాణ్యతలో రాజీ ఎక్కడ రాజీ పడకుండా, నిర్ణీత సమయంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని తెలిపారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు,ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులందరికీ అందిస్తామని, పథకాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు, అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుందని, రాబోయే స్థానిక సంస్థల గెలుపు లక్ష్యంగా పార్టీ శ్రేణులు అందరు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు, మండల అధ్యక్షుడు, గ్రామ పార్టీ నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# విత్తన కంపెనీల ప్రచార హోరు విత్తన రైతులకు ప్రోత్సాహం కరువు

( పరకాల ప్రభాత వార్త)

ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న తరుణంలో పత్తి విత్తన కంపెనీలు ఊదరగొడుతున్నాయి. ప్రచార రథాలు, మైక్ సెట్లు, కరపత్రాలు, వాల్ పోస్టర్లు, ఫ్లెక్సీలు, కటౌట్ లతో హోరెత్తిస్తున్నాయి. ఆకర్షించేలా ప్రకటనలు చేస్తున్నాయి. పరకాల డివిజన్ వ్యాప్తంగా అన్నిగ్రామాల్లో ప్రచారం చేపడుతూ రైతులను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయి. గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద రైతులను సమీకరించి సమావేశాలు పెడుతూ ఊదరగొడుతున్నారు. అధిక దిగుబడి వస్తుందంటూ నమ్మబలుకుతూ బుట్టలో వేసుకుంటున్నారు.కొందరు దళారులు నకిలీ, నాణ్యత లేని విత్తనాలను అంటగట్టి సొమ్ముచేసుకుంటున్నారు. ఈ పత్తి విత్తనాలను సరఫరా చేసే కొన్ని సంస్థలు వందల రకాలను మార్కెట్ లో ఇప్పటికే సంసిద్ధం చేశాయి. రైతులు అప్రమత్తంగా ఉండకపోతే పంటలు నష్టపోయే అవకాశాలు లేకపోలేదు. నాణ్యమైన పత్తి విత్తనం 450 గ్రాముల ప్యాకెట్ ధర రూ.900కు లభిస్తుండగా నకిలీ విత్తనాల ప్యాకెట్ రూ.500నుంచి రూ.700 వరకు విక్రయించే అవకాశం ఉన్నట్లు సమాచారం. కొందరు డిస్ట్రిబ్యూటర్ లు, డీలర్లకు పలు కంపెనీలు విదేశీ, విహార యాత్రలకు అవకాశం కల్పిస్తూ అధిక మొత్తంగా విత్తనాలు అంటగడుతున్నట్లు తెలుస్తోంది. అధికారులు నకిలీ విత్తనాలపై నిఘా వేసి, పూర్తిస్థాయిలో అరికట్టాలని పలువురు రైతులు కోరుతున్నారు.కృత్రిమ కొరత ఇలా.. తొలకరి చినుకులు మొదలైతే రైతులు విత్తనాల కోసం విత్తన విక్రయకేంద్రాల ఎదుట బారులు తీరుతారు. ఇదే అదనుగా భావించి సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నా వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తుంటారు. ఇదే సమయంలో కొత్త రకం విత్తనాలు, నాణ్యత లేని విత్తనాలు అంటగడుతుంటారు. కొన్నేళ్లుగా పరకాల లో ఇదే పరిస్థితి ఎదురవుతోంది.అప్పు రుపేణా.. కొంతమంది దళారులు రైతులకు అప్పు రూపేణా విత్తనాలు అందిస్తుంటారు. ఇలాంటి సమయంలో నకిలీ విత్తనాలు అంటగడుతుంటారు. వారు ఇచ్చే విత్తనాలు తీసుకోవడమే గానీ, కావాలనుకున్న కంపెనీల విత్తనాలు ఇవ్వరు. పంట పండినా, పండకపోయినా పంట దిగుబడి వచ్చే సమయంలో ఇచ్చిన సరుకుకు వడ్డీతో సహా ఇవ్వాల్సిందే.విత్తనాలు, ఎరువుల కొనుగోళ్లలో జాగ్రత్త మరో పది, పదిహేను రోజుల్లో వానాకాలం సాగు ప్రారంభం కానుంది. రైతులు బోర్లు, బావుల కింద పత్తి విత్తనాలు వేయడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కొందరు రైతులు పత్తి, మిరప విత్తనాలను సైతం కొనుగోలు చేశారు. విత్తనాలు, ఎరువుల కొనుగోళ్లలో రైతులు జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ కంపెనీలు ఆకర్షణీయమైన ప్రకటనలు, ప్రచార ఆర్భాటాలతో రైతులను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు ప్రారంభిస్తున్నాయని, వాటిని చూసి విత్తనాలు కొనుగోలు చేయొద్దని పేర్కొంటున్నారు.




# హన్మకొండ బస్టాండ్ లో మెడి కవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య పరీక్షలు

## ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను

మే 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

టీ జి ఎస్ ఆర్ టి సి వారి ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ వారి సౌజన్యంతో గురువారం హనుమకొండ బస్టాండ్ లో ప్రయాణికులకు, మరియు ఆర్టీసీ సిబ్బందికి ఉచిత బిపి, షుగర్, ఎత్తు, బరువు, తదితర డాక్టర్ కన్సల్టేషన్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ ఉచిత మెగా క్యాంపును ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను



ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య పరీక్షలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 300 మంది వరకు ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది ఈ మెగా క్యాంపును సద్వినియోగం చేసుకున్నారు. ఈ మెగా క్యాంపులో ఉచిత పరీక్షలు చేయించుకున్న వారికి మెడి కవర్ వారి హెల్త్ కార్డులను మెడి కవర్ కోఆర్డినేటర్ ఏ. రవి అందజేశారు. ఈ కార్డు నెలరోజుల వరకు పనిచేస్తుందని ఆరోగ్యపరంగా ఏమైనా ఇబ్బందులు ఉన్న వారు మెడికల్ హాస్పిటల్ లో నెలరోజుల వరకు ఉచిత వైద్య పరీక్షలతో పాటు ఉచిత డాక్టర్ కన్సల్టేషన్ కూడా ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని క్యాంపుకు వచ్చిన వారందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భానుకిరణ్, ఈ ఈ భాస్కర్, ఆర్టీసీ డిస్పెన్సరీ డాక్టర్ నాగబండ కీర్తి, ఆర్టీసీ డిస్పెన్సరీ సిబ్బంది, మరియు మెడి కవర్ హాస్పిటల్ మేనేజర్ జి. ప్రవీణ్ కుమార్, క్యాంప్ కోఆర్డినేటర్ ఏ. రవి, జిఎన్ఎం స్రవంతి, జిఎన్ఎం ప్రేమలత, మరియు హన్మకొండ బస్టాండ్ లోని ప్రయాణికులు ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్ లు ఆర్ ఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమెరికాలో జరిగే గ్లోబల్ మున్నూరు కాపు సభకు దాస్యం వినయ్ భాస్కర్‌కు ఆహ్వానం

## ఆహ్వానించిన మున్నూరు కాపు సంఘం నాయకులు వంశీ

మే 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

అమెరికాలో ఈనెల మే 30, 31వ తేదీల్లో నిర్వహించనున్న గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ మహాసభకు హాజరుకావాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ని ఆ సంఘం సభ్యులు వంశీ ఆహ్వానించారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో గురువారం రోజున ఆయనను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. శాలువాతో



సత్కరించారు. మున్నూరు కాపు సంఘం బలోపేతం కోసం ప్రపంచం నలుమూలల ఉన్న మున్నూరు కాపులను అమెరికా వేదికగా ఏకం చేయనున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు.

# ములుగు వార్త

# వచ్చే మేడారానికి పనుల ముస్తాబు..!



## పసర రామాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు.

**గోవిందరావుపేట ప్రభాతవార్త :** పసర రామాలయంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయంలో ఉదయం నుంచి భక్తులతో ఆలయం కిటకిటలాడింది. జయంతి పురస్కరించుకొని, ఆలయ ప్రధాన అర్చకులు డింగిరి రంగాచార్యులు, సునీల్,హరీష్‌లచ హనుమాన్ విగ్రహానికి పంచామృత అబిషేకాలు హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.హనుమాన్ విగ్రహానికి చందనం వేసి తమలపాలపాకులతో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండలి దీక్ష తీసుకున్న హనుమాన్ స్వాములు మాల విరమణ కోసం కొండగట్టుకు, భద్రాచలానికి బయలుదేరి వెళ్లారు.

## నకిలీ విత్తనాలను పురుగుమందులను అరికట్టాలి



**ములుగు మండల వ్యవసాయ అధికారి కి రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజద్ పాషా వినతి పత్రం**

**ములుగు మే 22, ప్రభాతవార్త :** ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతం కనుక. జిల్లాలోని సుమారు లక్ష 80000 ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగవుతాయి. జిల్లాలోని నకిలీ విత్తనాలను మరియు పురుగుమందులను అరికట్టాలని వ్యవసాయ అధికారి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా పాల్గొని మాట్లాడుతూ ములుగు జిల్లాలో ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం వాజేడు కన్నయ్య గూడెం. తదితర మండలాలలో నకిలీ మొక్కజొన్న విత్తనాల వలన ఇద్దరు రైతులు చనిపోయినారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతాంగమును ఆదుకొని నకిలీ విత్తనాలను మరియు పురుగుమందులను అరికట్టి. నష్టాల నుండి జిల్లా రైతాంగమును కాపాడాలని ప్రభుత్వం డిమాండ్ చేసినారు. లేనిచో రైతాంగమును సమీకరించి ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వినతి పత్రం కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బోడ రమేష్ ఇటుకల రామయ్య. జైలు పోతుల పైడి. సిపిఐ సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



**తాడ్వాయి ప్రభాతవార్త :** లక్కలాదిమంది భక్తులు వచ్చేమేడారానికి పనులు ముస్తాబు అవుతున్నాయి. ఇప్పటికే రోడ్లనిర్మాణాలు అవుతున్నాయి, ఊరట్టానికి, కన్నెపెల్లికి రోడ్డువేశారు. గద్దెలపక్కన గల భక్తులుకు శాశ్వతంగా క్యూలైన్లు వాటిపైన రేకులు వేసేపనులు చేస్తున్నారు. దీంతో ప్రతీసారి జాతర సమయంలో భక్తులకు నీడకోసం లక్షలాది రూపాయలతో తడికెలు వేయించుతున్నారు. ప్రతీసారి ఈవిదంగా డబ్బులు వేస్టుచేయడం అవుతుందని బావించి న కలెక్టర్ ఒకొత్తవ్యూహంతో క్యూలైన్లను మార్పిడి పద్దతిలో పైన అజ్ బస్టాజ్ రేకులను వేపించుతున్నారు. ఖర్చుతక్కవ ఎక్కువకాలం మన్నికగా ఉంటాయి, రెండు వైపుల కళ్యాణమండపం వద్ద ఉన్నవికూడ కొత్తమోడల్‌గా పనులుచేస్తున్నారు. వచ్చేజాతరకు ఈక్యూలైన్ల పనులు పూర్తి చేయించనున్నట్లు దేవాదాయ అధికారులు తెలిపారు. శాశ్వతంగా ఉంటాయి. ఊరట్టా నికి కొత్తగా సి సిరోడ్డును నిర్మించారు. ప్రతీసారి వర్షాకాలంలో వరదలకు రోడ్డంతాకొట్టుకు పోయెది జాతరసమయంలో తాత్కాలికంగా లక్షలతో ఉండుర్ఘుమరమ్మత్తులు చేసేది, మంత్రి సీతక్క దూరదృష్టితో శాశ్వతంగా ఉండెందుకు సిసిరోడ్డును వేశారు. థీంతొరోడ్డు సమస్యపోయింది. ఊరట్టం గ్రామస్తులు, భక్తులు హర్షంవ్యక్తం చేస్తున్నారు. అదేవిదంగా ఊరట్టం క్రాస్ నుంచి కన్నెపెల్లి దాక కోట్లాది రూపాయలతో శాశ్వతంగా రోడ్డువేశారు. జాతరలో శాశ్వతనిర్మాణాలపై ఆలొచన పెట్టారు. ఈక్రమంలో ఇంగ్లీష్ మీడియం నుంచి వేల్లెవనంరోడ్డు మంజూరయింది. ఇది ఎప్పటికి ఉంటుంది.

### మంత్రి సీతక్క ప్రత్యేకదృష్టి!!

శాశ్వతపనులపై దృష్టి చేయించుతున్నారు. ఇప్పటికి రోడ్లనిర్మాణాలు చేస్తున్నారు. నాలుగు గ్రామాలలో పనులుచేయించారు. మిగతాపనుల కోసం అధికారులు ప్రతిపాదనలు పంపించారు. ఇకపనులు ముస్తాబు అవుతున్నాయి. వచ్చేజాతరకు పనులన్నీ పూర్తయే విదంగా ఉన్నాయి. తాడ్వాయినుంచి వచ్చినభక్తులు, విఐపిలు శివరాంసాగర్ చెరువునుంచి అడవిద్వారా బొడ్రాయి వద్దకలిసే విదంగా శాశ్లతరోడ్డును వేశారు లక్షలాదిరూపాయలతో ఈరోడ్డు నిర్మించారు. వచ్చేజాతర పనుల సమస్య తీరనుంది.

**ఇప్పటికె శాశ్వత రోడ్ల నిర్మాణాలు**

**భక్తలు వర్షానికి తడవకుండా పర్మినెంట్‌గా క్యూనైన్లు**

**పూజారుల సమస్యలు పరిస్క రించాలని కలెక్టర్ ఆదేశం**

**మూడునెల్లముందే పనులు పూర్తి**

**సీతక్క కృషితోనే ముందస్తుగా పనులు**



### మిగతాపనులకోసం,,,!!

మిగతాపనులకోసం ప్యత్నాలు చేస్తున్నారు. పూజరుల సమస్యలను కూడపరిగణలోకి తీసుకోవాలని కలెక్టర్ దివాకర్ టి ఎస్ అధికారులను ఆదేవించారు. వాళ్లుచెప్పిన సమస్యలను ఆచరణలో పెట్టాలని ఆదేశించారు. గతంలో కంటే ఈసారి పనులు ఆయ్యేవిదంగా ఉన్నాయి. పూజారులు కూడ ఓప్రత్యేక విషయాన్ని కలెక్టర్ ముందంచారు. జాతరసమయంలో పోలీసులు పూజారులను గద్దెలపైకి పంపడంలేదని సూచించారు. ఆ విషయంపై ప్రత్యేకదృష్టి పెట్టనున్నారు.

## చెట్ల తొలగింపుపై అటవీ శాఖ అధికారుల విచారణ

**చిగురుమామిడి, ప్రభాత వార్త :** చిగురుమామిడి మండల పరిషత్ ఆవరణంలో అనుమతులు లేకుండా, వాల్టా చట్టం కు వ్యతిరేకంగా చెట్లు నరికివేసిన, తొలగించిన ఘటనకు సంబంధించి గురువారం రోజున "అధికారులారా వాల్టా అనుమతి తుంగలోకేనా??" అనే శీర్షికన వార్త దిన పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన అటవీ శాఖ అధికారులు గురువారం రోజున మండల పరిషత్ కు విచారణ నిమిత్తం వచ్చారు. ఇందులో మొత్తం అయిదు చెట్లు తొలగించారని, 03 నీలగిరి, 02 వేప చెట్లు తొలగించినట్లు నిర్ధారణ అయిందన్నారు. చెట్ల కొలతల అనంతరం వాల్టా ఆక్ట్ 2022, సెక్షన్ 25,25,26/2 ప్రకారం జరిమాన వేయడం జరుగుతుందని ఎస్ కే సమీనా పర్వీన్, బీట్ ఆఫీసర్ తిమ్మాపూర్ గారు తెలిపారు. వీరు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా చెట్లను కొట్టడం నేరమని, అటవీ శాఖ పర్మిషన్ తీసుకున్న తరువాత మాత్రమే చెట్లను తొలగించాలన్నారు. నేటి విచారణ నివేదిక రిపోర్ట్ ను మా ఉన్నత అటవీ శాఖ అధికారులకు అందజేసిన అనంతరం చర్యలు తీసుకోబడతాయని బీట్ ఆఫీసర్ తెలిపారు. ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృత్తం అయితే చట్టపరమైన ఫైన్లు



విధించ బడతాయన్నారు. ఒక్కోసారి ఫైన్ తో బాటు చట్టపరమైన చర్యలు కూడా ఉంటాయన్నారు.

## ఆయిల్ ఫామ్ నర్సరీని పరిశీలించిన జిల్లా హార్టికల్చర్ అధికారి

**వెంకటాపూర్, రామప్ప, మే 22, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలో ఉన్న కె. ఎన్ బయోసైన్సెస్ కంపెనీ ఆయిల్ ఫార్మ్ నర్సరీని ములుగు జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల అధికారి డి. సంజీవరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి గాను జిల్లాకు మూడువేల ఎకరాలు ఆయిల్ ఫామ్ మొక్కలను సాగు చేయాలని లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని దీనికి అనుగుణంగా కేఎన్ బయోసైన్స్ ఆయిల్ ఫార్మ్ నర్సరీ వారు ఆయిల్ ఫామ్ మొక్కలను పెంచడం జరుగుతుందని ఆయన తెలిపారు. నాణ్యమైన మొక్కలను రైతులకు సకాలంలో అందించాలని ఆయిల్ ఫామ్ నర్సరీ మేనేజర్ హేమంత్ కుమార్ రెడ్డిని ఆదేశించడం జరిగినది మొక్కల పెరుగుదల సస్యరక్షణ చర్యలు యాజమాన్య పద్ధతులు సక్రమంగా నిర్వహించాలని తెలుపుతూ సమీప ఉద్యాన అధికారికి అందుబాటులో ఉండాలని అనుమతి లేకుండా బయట వ్యక్తులకు మొక్కలు అమ్మరాదని తెలియజేయడం జరిగింది.

**స్ప్రింక్లర్స్ యూనిట్ల తనిఖీ :** జవహర్ నగర్ గ్రామంలో గత మూడు నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్ప్రింక్లర్స్ ను ఉద్యాన శాఖ రైతులకు సరఫరా చేయగా రైతులకు వాటి నిర్వహణ గురించి సరిగ్గా వాడకం జరిగే విషయము తనీకి చేయడం జరిగినది. వాటిని రైతులు తమ పొలాల్లో వాడుతున్నట్లు తేలినది.

**ఆయిల్ ఫామ్ తోటల సందర్శన:** వెంకటాపూర్ గ్రామ శివారులో ఒకటవ,



రెండవ, నాలుగవ సంవత్సరము వయస్సు గల ఆయిల్ ఫామ్ తోటను జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ సందర్శించడం జరిగినది. ఆయిల్ ఫామ్ తోటల మధ్య అన్ని రకాల కూరగాయలను పంటలను సాగు చేసుకోవచ్చని సంజీవరావు తెలిపారు.

## అకాల వర్షం.. అపార నష్టం..

*(పరకాల ప్రభాత వార్త)*

అకాల వర్షాలు, ఈదురుగాలులు అన్నదాతల ఆశలను ఆవిరి చేశాయి. ధాన్యం రైతులకు నిరాశ మిగిల్చాయి. గత మూడు రోజులుగా వాతావరణం ఒక్కసారిగా మారిన విషయం విదితమే. డివిజన్ లోని పలు మండలాల పరిధిలో ఈదురుగాలులు, విస్తారంగా వర్షాలు కురిశాయి. బుధవారం తెల్ల వారుజామున డివిజన్ వ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలు రైతులను అతలా



కుతులం చేశాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంట సరిగా చేతికివ చ్చిన సమయంలో ధాన్యం నీటిపాలు కావడంతో రైతుల్లో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడుతోంది. ఈదురుగాలులకు అకాల వర్షాలకు పంటలు తీవ్రంగా దెబ్బతినడంతో రైతన్నలు నష్టాల కడలిలో కొట్టుమి ట్టాడుతున్నారు. సరిగా పంటలు కోతకు రావడం, ధాన్యం చేతికి అందడంతో కొనుగోలు కేంద్రాలకు తరలించే లోపే వర్షం ముంచెత్తింది. అకాల వర్షాల కారణంగా కల్లాలలో, రైస్‌మిల్లుల వద్ద బయట ఉన్న రైతుల ధాన్యం రాశులు నీటి పాలవుతుండడంతో అన్నదాతలు లబోదిబో మంటున్నారు. తడిసిన కల్లాలలో ధాన్యంరాష్ట్ర ప్రభుత్వం ఐకెపి కేంద్రాల ద్వారా రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. పరకాల డివిజన్ వ్యాప్తంగా దాదాపుగా వరి కోతలు పూర్తవటంతో రైతులు పెద్దఎత్తున ధాన్యాన్ని తరలిస్తున్నారు. తేమ శాతం అధికంగా ఉందనే కారణంతో ధాన్యం దింపుకోవడం లేదు. దీంతో రైతులు ధాన్యాన్ని రోడ్ల వెంబడి, కల్లాల్లో కుప్పలు, కుప్పలుగా ధాన్యం రాశులను రైతులు పోసి ఆర బెట్టిన తర్వాత తరలిస్తున్నారు. ఒక్కసారిగా కురిసిన అకాల వర్షానికి ఈ ధాన్యం తడవడమే కాక కుప్పల మధ్య భారీగా వర్షపునీరు నిలిచిపోయింది. దీంతో ధాన్యం కుప్పలను ఎత్తి వర్షపునీటిని తొలగించేందుకు రైతులు నానా ఇబ్బందులూ పడ్డారు.

## కార్మికోద్యమ నేత పర్సా సత్యనారాయణ

### బుర్రి ప్రసాద్, రాగుల రమేష్

*మే 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

కార్మికోద్యమాలనే తన ఊపిరిగా మలుచుకున్న మహోన్నతమైన నేత అమరజీవి పర్సా సత్యనారాయణ అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. పర్సా సత్యనారాయణ పదో వర్ధంతి సభను హనుమకొండ రాంనగర్ లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.





అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షుడు టీ. ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సభలో బుర్రి ప్రసాద్, రాగుల రమేష్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యలపై వరంగల్ జిల్లాలోని ఆజంజాహీ మిల్లులో కార్మిక సంఘ ఏర్పాటు కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన కార్మిక యోధుడని వారు కొనియాడారు. 1970 లో సిఐటియు స్థాపించే సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చాలా కీలకమైన భూమిక పోషించారని తెలిపారు. పర్సా సత్యనారాయణ 1962లో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిం చారు. 1966లో రాజీనామా చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగానూ పనిచేశారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన పర్సా సత్యనారాయణ కార్మికోద్యమ నేత స్థాయి వరకు ఎదిగి ప్రజలకు సేవలందించారు. 2015 మే 22 న తుదిశ్వాస విడిచారు. పర్సా సత్యనారాయణ ఆశయాలను నేటి కార్మిక వర్గం కొనసాగించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి. ప్రభాకర్ రెడ్డి, బొట్ల చక్రపాణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రాములు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం. చుక్కయ్య, మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ వీరన్న, రజక సంఘం జిల్లా కార్యదర్శి కే. కుమారస్వామి, సిఐటియు నాయకులు మంద మల్లేశం, ఏ. మల్లయ్య, వల్లెపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## హైలెవల్‌బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరుకి కృషిచేయాలని మంత్రి పొంగులేటికి వినతి

*గార్ల, మే22 ప్రభాతవార్త:*

మండల పరిధి రాంపురం గ్రామం సమీపంలోని పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి నిర్మాణానికి కృషి చేయాలని మండల అఖిలపక్షం తెలంగాణ రాష్ట్ర సమాచారశాఖ, రెవిన్యూ, గృహనిర్మాణశ్శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరారు. కారేపల్లిమండలం కమలాపురం గ్రామంలో ఓ ప్రవేటు కార్యక్రమంలో పాల్గొనడానికి మండలకేంద్రం మీదుగా వెళ్తున్న రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి ఆద్వర్యంలో మాజి జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ,తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతు రాంపురం గ్రామసమీపంలో పాఖాలయేటిపై సరియైన రహదారి మార్గం లేకపోవడంతో వర్షాకాలం నాలుగు నెలలు చెక్‌డ్యాం మీదుగా పాఖాలయేటి వరదనీరు పొంగి ప్రవహించడంతో రాంపురం, మద్దివంచ గ్రామపంచాయితీ పరిధి గ్రామాలు మండల కేంద్రంతో రాకపోకలు నిలిచిపోతాయన్నారు. దీంతో పదిగిరిజన తండాల గ్రామాల ప్రజలు విద్య, వైద్యం, ప్రభుత్వ కార్యాలయాల పనులు, నిత్యం కూలీపనులు, అత్యవసర ఆరోగ్య సమస్యల పట్ల యేండ్లతరబడి అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని, బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అఖిలపక్షం, రాజకీయపార్టీలు ప్రజలతో కలిసి అనేక ఉద్యమాలు నిర్వహించి గత ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. అయినా ఇప్పటికి ఫలితం లేకపోవడంతో పంచాయితీల పరిధి గ్రామాల ప్రజలు అనేక



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించి బ్రిడ్జి నిర్మాణానికి ఎన్నికోట్లు ఖర్చు అవుతుందని అడగగా సుమారు 20కోట్లు అంచనా వ్యయం అవుతుందని గుండా వెంకటరెడ్డి బదులుగా సమాధానం ఇవ్వగా బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్, కాంగ్రెస్‌పార్టీ మండలవర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావూరి వెంకట్రామయ్య, వెంకటరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ యాకూబ్‌పాష, బాదావత్‌రవి, హథీరాంనాయక్, భూక్య బాబులాల్, రాజశేఖర్, వీరస్వామి, ఆడెపు వెంకటేశ్వర్లు, పాలేరు వెంకటేశ్వర్లు, నయీమ్, సర్వేష్, అఖిలపక్షం నాయకులు గిన్నారపు మురళి తారకరా మారావు, రావూక విమల్‌కుమార్‌జైన్, జంపాల వెంకన్న, అజ్మీర వెంకన్న, పానుగంటి రాధాకృష్ణ, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండి ఖదీం "బాబా, ప్రముఖులు మహేందర్‌జైన్, మహావీర్‌జైన్, తదితరులున్నారు.

## వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలి

### ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు

*పరకాల మే 22 (ప్రభాత వార్త)*

మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలని పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు పేర్కొన్నారు. గత మూడు రోజులుగా పరకాల చైతన్య మోడల్ పాఠశాల లో మండల విద్యాశాఖ అధికారి యస్ రమాదేవి అధ్యక్షతన జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని గురువారం పెద్ది ఆంజనేయులు సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాలు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని, ఆధునిక విద్యా విధానాలను పాటిస్తూ విద్యార్థులకు భోధించాలని అన్నారు. ప్రభుత్వం ఉచిత పుస్తకాలు, దుస్తులు, రుచికరమైన మధ్యాహ్న భోజనం, పుస్తకాలతో పాటు అన్ని రకాల సౌకర్యాలను విద్యార్థులకు కల్పిస్తుందని ఉపాధ్యాయులు ఈ విషయాలు ప్రచారం చేసి పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ రిసోర్స్ పర్సన్ శ్రీధర్, యం.ఆర్.పి లు బిక్షపతి, రామన్న, మోహన్, ఆజాం, బాబు, లత, కీరవాణి, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ధాన్యం కాంటాలు వెంటనే పెట్టించాలి

*కేసముద్రం, మే 22, ప్రభాతవార్త*

కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కాంటాలు పెట్టించి రైతులు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బాల యాకుబ్‌రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్నలు డిమాండ్ చేసారు. మండలంలోని కల్వల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం వీరు సందర్శించి ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఖాళీ సంచులు అందజేసి ధాన్యం నింపించి కాంటాలు పెట్టించాలన్నారు. వెంటనే బస్తాలను గోదాములకు, మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. కాంటాలు ఆలస్యం కావడం వల్ల అకాల వర్షాలకు ధాన్యం తడిచి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి కలవల ప్రధాన



రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ మురళీధర్‌రాజు కొనుగోలు కేంద్రం వద్దకు చేరుకొని అధికారులతో మాట్లాడారు. ధాన్యం వెంటనే కాంటాలు పెట్టించి గోదాములకు తరలిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం, సిపిఎం నాయకులు నీరుటి జలంధర్, చందా వెంకన్న, మోడెం వెంకటేశ్వర్లు, తాడబోయిన శ్రీశైలం, సుంకరి వెంకన్న, సత్తిరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా ఆంజనేయస్వామి జన్మోత్సవం

*గార్ల, మే22 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో ఆంజనేయస్వామి జన్మోత్సవాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గురువారం హనుమాన్ జన్మోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక తూర్పు ఆంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు చిదంబరంస్వామి భక్తులతో కలిసి హన్‌మాన్ కుంకుమలు, తమలపాకులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జక్కుల పాండురంగారావు భక్తజనమండలి ఆద్వర్యంలో 108సార్లు హన్‌మాన్ చాలీసా పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు పుల్లఖండం కవిత, పబ్బిశెట్టి తరంగిణి, అత్తులూరి రమా, అత్తులూరి కళావతి, పుల్లఖండం ఉమా, పుల్లఖండం స్వర్ణ, కలకోట వాణి, పుల్లఖండం రమేష్‌బాబు, వేమిశెట్టి శ్రీనివాస్, పబ్బిశెట్టి రంగారావు, పబ్బిశెట్టి వెంకటేష్, అత్తులూరి సత్యనారాయణ, పుల్లఖండం శ్రీనివాసగుప్తా, పుల్లఖ:దం వేణుగోపాల్, తదితరులున్నారు.



# గ్రామపాలన అధికారుల రాతపరీక్ష కట్టుదిట్టంగా నిర్వహించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

*జనగామ టౌన్, మే 22 ప్రభాతవార్త :*

ఈనెల 25వ తేదీన జరగనున్న గ్రామ పాలనా అధికారుల రాత పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పేర్కొన్నారు. గురువారం జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సంబంధిత అధికారులతో పరీక్ష నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 25వ తేదీన ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష జరగనున్నట్లు తెలిపారు. జీపీఓల నియామకంలో భాగంగా పూర్వ వీఆర్వో, వీఆర్ఏలకు ఆప్షన్ల కింద అవకాశం కల్పించి, వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానించగా, జిల్లా నుంచి 110దరఖాస్తులు వచ్చాయని, అందులో 97మంది ఈ పరీక్షకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తాగునీరు, మూత్రశాలలు, తదితర మౌలిక వసతులను కల్పించాలని, వైద్య సిబ్బంది సరిపడా ఔషధాలతో కేంద్రంవద్ద అందుబాటులో ఉండాలని, ఎక్కడా కూడా మాస్ కాపీయింగ్ కు ఆస్కారం ఇవ్వకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పక్కాగా, ప్రశాంత వాతావరణంలో పరీక్షను జరిపించాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎవరికీ కూడా మొబైల్ ఫోన్ లకు అనుమతి లేదన్నారు. అలాగే ప్రతీఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీచేశాకే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలన్నారు. అదే విధంగా పరీక్ష ప్రశ్న పత్రాలను అత్యంత జాగ్రత్తగా పటిష్ట భద్రత నడుమ పరీక్ష కేంద్రానికి చేరవేయాలని, జవాబు పత్రాలను కూడా నిర్దేశిత ప్రాంతాలకు పంపించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రత్యేక ఉపకలెక్టర్ సుహాసిని, చీఫ్ సూపరింటెండెంట్ నర్సయ్య, అబ్జర్వర్, సిట్టింగ్ స్క్వాడ్ విక్రమ్ కుమార్, ఇన్విజిలేటర్ లు, పరిశీలన బృందాల సభ్యులు, తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

అకాల వర్షాల నేపథ్యంలో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి టెలి కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో అకాల వర్షాలు, వరి ధాన్యం కొనుగోలు, ఖరీఫ్ సీజన్ సన్నద్ధం అంశాలపై సీఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ టెలి కాన్ఫెరెన్స్‌కు జనగామ కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అకాల వర్షాలు ఇంకా రెండుమూడు రోజులు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి జనజీవనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అవసరమైన విత్తనాలు, యూరియా కొరత లేకుండా చూడాలని సూచించారు.

**-వర్షాలపట్ల ఆయా పరిధిలోని అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి..: జిల్లా కలెక్టర్**

టెలీకాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా రెవెన్యూ, వ్యవసాయ, మార్కెటింగ్, సివిల్ సప్లై, వైద్య, ఆరోగ్యశాఖ, తహసీల్దార్ లతో వర్షాల నేపథ్యంలో తీసుకోవలిసిన జాగ్రత్త ల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మరో రెండు, మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మన జిల్లా కు సంబందించి దాదాపు కొనుగోలు ప్రక్రియ చివరిదశలో ఉందని ఇంకా కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలన్నారుఇరిగేషన్, రెవెన్యూ, విద్యుత్, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు.





# ఎస్సీ గురుకుల కార్యదర్శిని పదవి నుండి తప్పించాలి

## -స్వేరో మరియు ఎన్‌హెచ్‌ఆర్‌సి డిమాండ్

*పర్వతగిరి, మే 22, ప్రభాతవార్త*

ఎస్సీ గురుకులాల కార్యదర్శిని పదవి నుండి తప్పించి విద్యార్థుల పక్షాన ఆలోచించే అధికారికి ఆ బాధ్యతలను అప్పజెప్పాలని స్వేరోస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్ నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ పర్వతగిరి మండల ఇంచార్జ్ గారు జయరాజ్‌లు డిమాండ్ చేశారు. ఎస్సీ గురుకులాల్లో ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం ప్రత్యేక తరగతు నిర్వహించడంతోపాటు హాస్టల్లో ఉండి పరీక్షలు రాయుడకు ఆదేశాలు ఉండేవి అని ఈ సంవత్సరం అలాంటి చర్యలు ఏమి తీసుకోకుండా విద్యార్థులను వారి తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. గురుకులాల్లో పేద కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులు చదువుతారని సుదూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు వసతి సౌకర్యం లేకపోతే పరీక్షలు ఎలా రాస్తారని ప్రశ్నించారు? పేద విద్యార్థుల వసతులను తగ్గించి ప్రభుత్వ ఖజానాను ఆదా చేస్తున్నామనే భావన అధికారులకు రావడం బాధాకరమైన విషయమని అన్నారు. గతంలో లేని విధంగా ఎస్సీ గురుకుల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన, ఆవేదనను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని ప్రస్తుతమున్న గురుకల కార్యదర్శిని పదవి నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్, జిల్లా నాయకులు బానోతు రమేష్, జానీ, ఎన్‌హెచ్‌ఆర్‌సి వరంగల్ గ్రేటర్ కమిటీ అధికార ప్రతినిధి గారె జయరాజ్ పాల్గొన్నారు.



# వరంగల్ లో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు సహకరిస్తాం

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు

*మే 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

వరంగల్ నగరంలో నూతన ప్రెస్ క్లబ్ ఏర్పాటుకోసం ఏర్పడ్డ అడ్ హక్ కమిటీ సభ్యులు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారితో సమావేశమయ్యారు. వరంగల్ లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు



చేయటానికి పూనుకున్నామని, మాకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నుండి సహాయ, సహకారాలు అందించాలని ఈ సందర్భంగా వారు విన్నవి ంచారు. అన్ని విషయాలను సావధానంగా చర్చించారు. నూతన క్లబ్ కు ఏ రకమైన సహాకారం అందించాలో తెలియజేయాలని అడ్ హక్ కమిటీ బాధ్యులను కోరగా, అందరు బాధ్యులతో చర్చించి మళ్లీ తెలియపరుస్తామని అన్నారు. వరంగల్ అడ్ హక్ బాధ్యులు తమ అభిప్రాయాలను తెలియ జేసిన తర్వాత తాము యూనియన్ల నేతలు, తమ కమిటీతో చర్చించిన అనంతరం తుదినిర్ణయాన్ని ప్రకటిస్తామని అధ్యక్షుడు వేముల నాగరాజు వారికి తెలియజేశారు. సమావేశంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, అడ్ హక్ కమిటీ ప్రతినిధులు సంగోజు రవి, కోరుకొప్పుల నరెందర్, మట్ట దుర్గాప్రసాద్, జన్ను స్వామి, జక్కుల విజయ్ కుమార్, వలిశెట్టి సుధాకర్, బాలవారి విజయ్ రాజ్ పాల్గొన్నారు.

# శాయంపేట కు చేరిన సిపిఐ పార్టీ జీపు యాత్ర.

*శాయంపేట,మే 22,(ప్రభాతవార్త)*

ఈ నెల 26, 27 న జరిగే సిపిఐ పార్టీ జిల్లా 2 వ, మహాసభ సందర్భంగా శాయంపేట మండల కేంద్రానికి బుధవారం రాత్రి సిపిఐ జీపు యాత్ర చేరుకున్నది. ఈ యాత్ర ప్రజానాట్యమండలి జిల్లా ప్రధానకార్యదర్శి కొట్టేపాక రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు కళాకారులు




ఆటపాటలతో సందడి చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు చేస్తున్న మోసాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ పుట్టి నూరేండ్ల చరిత్రలో పేద ప్రజలకు అండగా నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తుందని పేర్కొన్నారు. ఈ నెల 26, 27 న హసన్ పర్తి కేంద్రంగా సిపిఐ జిల్లా 2 న జరగే మహాసభల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరెల్లి రవి, జిల్లా సహాయ కార్యదర్శి వస్కుల భరత్ జిల్లా ఉపాధ్యక్షులు మసికే సుప్రియ జిల్లా నాయకులు బోల్ల వసంత, సరళ పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

*పరకాల మే 22 (ప్రభాత వార్త)*

పరకాల డివిజన్ పరిధిలోని పలు ఆలయాలలో పెద్ద హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పరకాల పట్టణంలోని దక్షి ణముఖ ఆంజనేయస్వామి, రామాలయంతో పాటు మండలంలోని మల్లక్కపేట భక్తాంజనేయ స్వామి ఆలయం, వీర హనుమాన్ ఆలయం, పలు ఆలయల్లో గురువారం పెద్ద హనుమాన్ జయంతి ని పురస్కరించుకొని హనుమాన్ విగ్రహానికి అభిషేకాలు, పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చందనం వేసి, తమలపాకులతో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద దంపతులచే హోమం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లక్క పేట భక్తాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ అంబీర్ మహేందర్, మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, హనుమాన్ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# నేటి అవగాహన సదస్సులో రైతులు పాల్గొనాలి.

## నడికూడ వ్యవసాయ అధికారి జైసింగ్

*నడికూడ, మే 22,(ప్రభాతవార్త):*

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ద్వారా రైతులకు రాబోయే వానాకాలంలో సాగు చేసే పంటలపై అవగాహన సదస్సును మండల కేంద్రంలోని రైతు వేదికలో నేడు ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు వ్యవసాయ శాఖ నడికుడ మండల అధికారి జై సింగ్ తెలిపారు. శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుంది కాబట్టి రైతులు పాల్గొనాలని వ్యవసాయ అధికారి జైసింగ్ తెలిపారు.

# నకిలీ విత్తనాలను అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేస్తాం.....

## ఎలుతుర్తి CI పులి. రమేష్

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

పై అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని పలు ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ !! సీడ్స్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని సిఐ పులి రమేష్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ వ్యవసాయ అధికారి మండ రాజకుమార్ అన్నారు వారి ఆధ్వర్యంలో . దామెర గ్రామములోని



లక్ష్మి ఫర్టి లైజర్స్ , పెస్టిసైడ్స్ !! సీడ్స్ మరియు మండల కేంద్రంలో రాజరాజేశ్వర ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ !! సీడ్స్ దుకాణాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు గానీ, కాలం చెల్లిన విత్తనాలు గానీ రైతులకు అమ్మితే శాఖపరమైన చర్యలతో పాటు పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని షాపు యజమానులతో అన్నట్లు వారన్నారు రైతులు కొనుగోలు చేసే ముందు రసీదులు తప్పకుండా రైతులకు ఇచ్చి రికార్డులను సరిగా చూసుకోవాలని, అన్నారు షాపులో , ధరలకు సంబంధించిన పట్టిక ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ పులి రమేష్ ఎస్సై ఏ . ప్రవీణ్ కుమార్ స్థానిక వ్యవసాయ అధికారి మండ రాజకుమార్ తోపాటు ఏ ఈ ఓ పున్నం చందర్, షాపు యజమాని వేముల కొండ ప్రశాంత్ పాల్గొన్నారు.

# ఏక్తాయాత్రకు బిజెపి శ్రేణులు

*భీమదేవరపల్లి మే 22 (ప్రభాతవార్త):*

భీమదేవరపల్లి మండల బిజెపి శ్రేణులు ఎ భారీగా తరలి వెళ్లారు. గురువారం రోజున హనుమాన్ జయంతి సందర్భంగాకేంద్ర సహాయ మంత్రి ఎంపీ బండి సంజయ్ పిలుపుమేరకు కరీంనగర్ పట్టణానికి బిజెపి శ్రేణులు హిందూ ఐక్యత వర్ధిల్లాలని హిందూ ఏక్తా యాత్రలో సీనియర్ బిజెపి నాయకులు మహిళా మోర్చా యువ మోర్చా రైతు కిసాన్ మోర్చా బిజెపి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీ రామోజీ శ్రీనివాస్ మహిళా మోర్చా నాయకురాలు అమీర్ కవిత సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పృథ్వీరాజ్ గౌడ్ నోముల బిక్షపతి సిద్దమల్ల రమేష్ దొంగల వేణు దొంగల రాణా ప్రతాప్ బొజ్జపూర్ పృథ్వీ కాలేరువికాస్ గూడెల్లి సదానందం తదితర బిజెపి కార్యకర్తలు తరలి వెళ్లారు.






### రోని రాకముందే. దంచి కొడుచున్న వానాలు

# రోడ్లపై నిలిచిన వర్షపు నీరు....

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంతో పాటు దామెర గ్రామాలలో 6 గంటల నుండి 7 గంటల వరకు గంటలోనే విపరీతంగా దంచి కొట్టిన వానా ప్రజలను



భయభ్రాంతులను సృష్టించి రోడ్లపైనే నీళ్లు నిలిచి ప్రజలను అప్రమత్తం చేశాయి కాలువల నిండా వర్షపు నీరు ఎక్కువై రోడ్ల మీదికి వచ్చి ఇండ్లలోకి నీళ్లు వచ్చాయి లోతట్టు ప్రాంతాల ఇండ్లలోకి నీరు రావడం గమనించిన ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు . అసలే రోని రాకముందే జోరు వానలు దంచి కొట్టి రోడ్లపై నిలిసిన వానను చూసి ప్రజలు ముక్కున వేలేసుకోవడం సర్వసాధారణమని అంటున్న వ్యవసాయదారులు...

వరంగల్ వార్త

# పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

*రఘునాథపల్లి, మే 22 (ప్రభాతవార్త) :*

రఘునాథపల్లి మండలంలోని మండలగూడెం గ్రామంలో పెద్దమ్మతల్లి ఉత్సవాల సందర్భంగా గురువారం స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో మండల కోఆర్డినేటర్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, చింతల బాలకృష్ణ శ్రీశైలం పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే దిశగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ముందుడుగు

## -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

*సంగెం, మే 22,(ప్రభాతవార్త):*

ప్రజా సంక్షేమమే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుడుగు వేస్తుందని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. సంగెం, గీసుగొండ మండలాలు, కార్పొరేషన్ పరిధిలోని 15, 16, 17 డివిజన్‌లకు చెందిన గురువారం రోజున రైతు వేదికలో సంగెం మండల తహసీల్దార్ రాజ్‌కుమార్, గీసుగొండ మండల తహసీల్దార్ రియాజోద్దీన్ ఆధ్వర్యంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కార్యక్రమంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని 74మంది లబ్దిదారులకు 74,008584 రూపాయల చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే దిశగా పేద కుటుంబాలకు అండగా ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకం పార్టీలకు అతీతంగా ఇస్తున్నామని ఈ నెల 25 నుంచి రాష్ట్రంలో అర్హులైన వారందరికి ఒక లక్ష 55వేల కొత్త రేషన్ కార్డులను పంపణీ చేయుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కార్డులు మంజూరి అయిన వారికి ఈ నెల 25 నుండి గ్రామ సభల ద్వారా కొత్త రేషన్ కార్డులు మంజూరి చేస్తారని వారికి వచ్చే నెల నుండి కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం తీసుకోవచ్చని రాష్ట్రంలో కొత్త, పాత రేషన్ కార్డులతో కలిపి రేషన్ కార్డుల లబ్దిదారుల సంఖ్య మూడు కోట్లకు చేరుకోవచ్చని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అందించి వారి కుటుంబాలు అభివృద్ధి చెందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆనాటి కేసీఆర్ కుటుంబ పాలనలో సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత లేదని, సంక్షేమ పథకాల అభివృద్ధి ముసుగులో కేసీఆర్ కుటుంబ పాలన దాచుకొని, దోచుకొని తినడమే వారి కుటుంబ పాలన నేపథ్యమని ఆయన నాటి కేసీఆర్ ప్రభుత్వాన్ని గాటుగా విమర్శించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు అత్య ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజల సొమ్ము ప్రజలకే చెందాలనే నేపథ్యంతోనే వారి సొమ్మును వారికే ఖర్చు పెట్టి ఆర్థికంగా ఎదగాలన్న దృడ సంకల్పంతోనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వినూత్నమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అదేవిధిగా చదువుకున్న ప్రతి నిరుద్యోగ యువత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నాలుగు లక్షల వ్యయంతో వివిధ రకాల షాపులు నిర్వహించుకోవడానికి మంజూరి చేస్తుందని వీటి ద్వారా ఈ ఉపాధి పొందుతారని తెలిపారు. దీనిని యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ, 250 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్, సన్న బియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల పంపిణీ, అదేవిధంగా రైతు భరోసా అమలు చేస్తున్నామని త్వరలోనే మిగిలిన నాలుగు ఎకరాలపైన రైతులకు రైతు భరోసా అందిస్తామని ఆయన తెలిపారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు నెలకు 6500 కోట్ల అప్పు చెల్లిస్తున్నామని, దీంతో ఇచ్చిన హామీలు త్వరలో నెరవేర్చుటకు జాప్యం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతుందని ఆయన గంటాపదంగా చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలు పూర్తి స్థాయిలో అమలు చేస్తుందని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకూడదని ఆయన తెలిపారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. పరకాల నియోజకవర్గంలో గీసుగొండ మండలానికి 12 దఫాలుగా సంగెం మండలానికి 13 దఫాలుగా షాదీముబారక్ కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారు కట్టుకుంటున్న నేపథ్యంలో లబ్దిదారులు త్వరితగతిన ముగ్గులు పోసుకొని పనులు ప్రారంభించాలని వారికి వెనువెంటనే నిధులు మంజూరి చేస్తామని ఇది పూర్తయిన త్వరలోనే సెకండ్ ఫేస్‌లో కూడా ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కూడా ఎట్టి పరిస్థితుల్లోనే సంక్షేమ పథకాలు ఆపే పరిస్థితి లేదని ఆయన ఖరాఖండిగా తెలిపారు. ప్రతిపక్షాలు చేస్తున్న మోసపూరిత మాటలను నమ్మి మోసపోవద్దని రాబోయే సంస్థాగత ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలను గెలిపించుకొని తీరాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధులు జనగాం రమేష్, చాడ కొమురారెడ్డి, సంగెం మండల మాజీ ఎంపిపిలు కందకట్ల కళావతి, బీమగాని సౌజన్య, వరంగల్ జిల్లా ఎనుమాముల డైరెక్టర్లు బానోతు నర్సింహానాయక్, అచ్చ నాగరాజు, రుద్రప్రసాద్, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గోదాసి చిన్న, కందకట్ల నరహరి, మండల కాంగ్రెస్ నాయకులు మెట్టుపల్లి రమేష్, సంగెం మండల కిసాన్ సెల్ మాజీ అధ్యక్షులు నాంపెల్లి రాంబాబు, మాజీ సర్పంచ్ కిషోర్‌యాదవ్, ఆయా మండలాల మాజీ ఎంపిటిసిలు, అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.





# జనగామ వార్త



# కల్తీ విత్తనాలు అమ్మితే కఠినచర్యలు

**- నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రైతులకు కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని, వారిని మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పేర్కొన్నారు. గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా వానాకాలం పంట గురించి విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు ఎక్కువగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తుంటారన్నారు. వానాకాలం పంట కోసం రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని పేర్కొన్నారు. జిల్లాలో పోలీసుశాఖ, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశామని, వారందరూ సమన్వయంతో పని చేయాలని, విస్తృత తనిఖీలు నిర్వహించాలని, నకిలీ, కల్తీ విత్తనాల సరఫరా జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామస్థాయిలో రైతులకు నాణ్యమైన విత్తనాల కొనుగోలుపై రైతు వేదికల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో ఎంఏఓలు, ఏఈఓలు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించి నకిలీ విత్తనాలు విక్రయిస్తే దుకాణాల యజమానులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందే విధంగా చూడాలన్నారు. జిల్లాలో ఎటువంటి కల్తీ విత్తనాల విక్రయాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. డీలర్లందరూ విత్తన చట్టానికి లోబడి, నిబంధనలను అనుసరిస్తూ వ్యాపారం నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నకిలీ విత్తనాల విక్రయాలు చేయరాదని తెలిపారు. ప్రతీరోజు స్టాక్ బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాలని, ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ లలో రైతుల కొనుగోళ్ల పూర్తి వివరాలను క్షుణ్ణంగా, విధిగా నమోదు చేయాలన్నారు. సీడ్ డీలర్లు సైతం సీడ్ సర్టిఫికేషన్ ఉన్న విత్తనాలను మాత్రమే కొనాలని, ఎటువంటి అలసత్వం తగదని, రైతులు కొనుగోలు చేసిన ప్రతి ఎరువులు, విత్తనాలు, పురుగు మందులకు దుకాణాదారులు తప్పనిసరిగా రసీదును ఇవ్వాలని పేర్కొన్నారు. కాల పరిమితి అయిపోయిన పురుగు మందుల అమ్మకాలు చేసినా, పీసీలు లైసెన్స్‌లో పొందుపరచకుండా స్టాక్ అమ్మినా, రైతులకు రసీదులు ఇవ్వకపోయినా దుకాణాదారులు రికార్డులు సక్రమంగా నిర్వహించకపోయినా, లేబుల్స్ సరిగా లేకుండా అమ్మినా, నకిలీ విత్తనాలు అమ్మినా దుకాణాదారుల యజమానులకు సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ సప్లై యాక్ట్ 1951, క్రిమిసంహారక చట్టం 1968 ప్రకారం.. రూ.10వేల నుంచి రూ.50వేల వరకు జరిమానా, ఒక నెల నుంచి ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ.. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని, దుకాణదారులు నాసిరకం విత్తనాలు అమ్మినా, కాలపరిమితి లేని విత్తనాలు అమ్మినా, లైసెన్స్ లేకుండా లేదా లైసెన్స్ రెన్యూవల్ చేయకుండా వ్యాపారం చేసినా, విత్తనాల కంపెనీలకు సంబంధించిన లేబుల్స్ సరిగా లేకపోయినా, ధరల పట్టిక రికార్డులు సక్రమంగా నిర్వహించకపోయినా, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు ఇవ్వకపోయినా, బిల్లుల్లో లాట్ నెంబర్లు రాయకపోయినా, నెలవారీ నివేదికలు సంబంధిత అధికారులకు సమర్పించకపోయినా దుకాణాదారుల యజమానులపై విత్తనాల చట్టం 1966, సీడ్ రూల్స్ 1968, సీడ్ కంట్రోల్ ఆర్డర్ 1983, ఈసీ చట్టం 1955 కింద.. కేసులు నమోదు చేసి, ఒక నెల నుంచి ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధించడం జరుగుతుందని హెచ్చరించారు. అంతకుముందు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాలపై డీలర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. అనంతరం పలువురు డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సర్వీసుల ఇన్పుట్ డీలర్లకు జ్ఞాపికలతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఏఓ రామారావు నాయక్, ఘనపూర్ (స్టేషన్), వర్ధన్నపేట ఏసీపీలు భీం శర్మ, నర్సయ్య, డీపీడీ విజయ శ్రీ, ఏడిఏలు, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, ఎస్ఐలు, సీఐలు, విత్తనాల అసోసియేషన్ ప్రెసిడెంట్ పజ్జూరి గోపయ్య, విత్తన, ఎరువుల డీలర్లు, పురుగు మందుల దుకాణాదారుల యజమానులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా హనుమాన్ జన్మోత్సవ వేడుకలు

*జనగామ కల్చరల్, మే 22 ప్రభాతవార్త :*

వైశాఖ బహుళ దశమి, హనుమాన్ జన్మోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీహనుమత్ రామనాథ సహిత శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో హనుమాన్ జన్మోత్సవాన్ని గురువారం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు మోహనకృష్ణ భార్గవ ప్రాతః కాల సేవతో





మొదలుకొని నవకలశ స్థాపనలు, ఆరాధనలు, అభయాంజనేయ స్వామి వారికి విశేషంగా పంచామృత, ఫలరస, ఓషదులతో అభిషేకాలు జరిపారు. అనంతరం స్వామి వారికి చందన తమలపత్ర, పుష్ప, అష్టోత్తర శతనామార్చనలు ఘనంగా నిర్వహించారు, మహానీరాజనం, మహామంత్రపుష్పం సేవాకాలం వైభవంగా నిర్వహించారు. దేవాలయ ప్రాంగణం అంతా రామనామ, హనుమత్ సంకీర్తనలతో మారుమ్రోగాయి. ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ హనుమభక్తులు కోరిన కోర్కెలు తీరుస్తూ భక్తుల పాలిట కల్పతరువుగా విద్య, బుద్ధి, బలం, ఆయుష్షు వర్చస్సు, యశస్సు, జ్ఞానము, ధైర్యము, సంపదలను ప్రసాదిస్తున్నాడని, సమస్త దోషాలను, గండాలను, ఆపదలను, బాధలను, గ్రహపీడలను తొలగిస్తాడని, చిరంజీవి అయిన హనుమ జన్మోత్సవ సందర్భంగా విశేషంగా ఆరాధనలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యెలసాని కృష్ణమూర్తి, రాంబాబు, యాదగిరి, మల్లారెడ్డి, తూముకుంట్ల హనుమారెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, వేణుగోపాల్ తదితరులు పాల్గొనగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు సేవించారు.

## విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలి

*నర్మెట, మే 22 ప్రభాతవార్త:*

ప్రాథమిక దశ నుండే విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించే బాధ్యత ఉపాధ్యాయులదే అని జనగామ జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి విక్రమ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని నైతిక విలువలపై అవగాహన కల్పించారు. చదువుతోపాటు ప్రతి విద్యార్థి నైతిక విలువలను బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఐలయ్య, రిసోర్స్‌పర్సన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కేజీవీబీలలో కిచెన్ గార్డెన్‌ల ఏర్పాటు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, మే 22 ప్రభాతవార్త :*

ఆర్గానిక్ ఉత్పత్తులపట్ల అవగాహనను కల్పించడంతోపాటు క్షేత్రస్థాయిలో పండించిన పంట దిగుబడిని ఆహారంగా తీసుకునే అనుభూతిని విద్యార్థులకు కల్పించి రాబోయే తరాన్ని ఆరోగ్యకరమైన తరంగా అభివృద్ధి చేసే సదుద్దేశంతో నిర్మణ్ సంస్థ ముందుకు రావడం స్పూర్తి దాయకమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. కొడకండ్ల, దేవరుప్పుల, జనగామ, లింగలఘణపురం కేజీబీవీలలో కిచెన్ గార్డెన్‌ను ఏర్పాటు చేయనున్న నిర్మణ్‌సంస్థ ప్రతినిధులు గురువారం కలెక్టర్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ లనుఛాంబర్‌లలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ నిర్మాణ్ సంస్థ చేసే అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం జిల్లా అడ్మినిస్ట్రేషన్ నుండి లభిస్తుందని, మరిన్ని కిచెన్ గార్డెన్స్‌తో పాటుగా పర్యావరణ పరిరక్షక ప్రాజెక్టులతో ముందుకు రావాలని కోరారు. జనగామవంటి క్రొత్త జిల్లాకు సంస్థ సేవలు ఎంతగానో అవసరమని, సంస్థలోని పర్యావరణ పరిరక్షణ శాఖతోపాటు ఇతర ఉత్పత్తి రంగాల, ఉపాధి అవకాశాల మెరుగుకు తోడ్పడే శాఖల సేవలను విస్తరించాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన కిచెన్ గార్డెన్‌ల ఏర్పాటుకు గ్రాస్ రూట్ లెవెల్ సహకారాన్ని కేజీబీవీ ప్రధానోపాధ్యాయుల ద్వారా అందేలా చూడాలని జీసీడీఓకు తెలియజేసారు. అలాగే ఏర్పాటు పనులను పరిశీలించాల్సింది గా డీఈవో, జీసీడీఓలను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏఓ మన్సుర్, జీసీడీఓ గౌసియా బేగమ్, సంస్థ ప్రతినిధులు అరుణ్ కుమార్, మేనేజర్ ఎన్విరాన్మెంట్ ప్రాజెక్ట్స్ కోఆర్డినేటర్ నిఖిల్ పటేల్ పాల్గొన్నారు.



## సీఎంఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

2024-25 వానాకాలం (ఖరీఫ్) సీఎంఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మిల్లర్లకు సూచించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ వానాకాలం సీఎంఆర్ లక్ష్యాలపై రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 2024-25 వానాకాలం సీఎంఆర్ లక్ష్యం 75.40శాతంగా ఉందని పేర్కొన్నారు. అలాగే ఈ సీజన్లో 136867.080మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతైందన్నారు. ఇందులో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) 91700.944మెట్రిక్ టన్నులు కాగా 69248.894మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తయిందన్నారు. మిగిలి ఉన్న ధాన్యం లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలని మిల్లర్లను ఆదేశించారు. జిల్లాలో బాయిల్డ్, రారైస్ మిల్లర్లు వారికి కేటాయించిన రోజువారీ లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈ సీఎంఆర్ లక్ష్యాలపై ఎవరైనా మిల్లర్లు అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం బస్తాల అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సమీక్ష



సమావేశంలో డీఎం సీఎస్ హతీరాం, డీసీఎస్ఓ సరస్వతి, డీఏఓ రామారావు నాయక్, ఏసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, డీటీ సీఎస్‌లు శ్రీనివాస్, దేవా, మిల్లు అధ్యక్షులు బెల్ది వెంకన్న, బజ్జూరి జయహరి, శ్రీధర్, తదితర రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కంగార్‌ను వెంటనే నిలిపివేయాలి

నర్సంపేట, మే 22, ప్రభాతవార్త

ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సిపిఐ మావోయిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావు మృతిపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని విప్లవ వామపక్ష ప్రజా ఫ్రంట్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం సిపిఐ మావోయిస్ట్ పార్టీ జాతీయ కార్యదర్శి లంబాల కేశవరావు అలియాస్ గంగన్నది బూటకపు ఎన్కౌంటర్‌ని ఆరోగ్యం బాగాలేక వైద్యం కోసం పోయినటువంటి కేశవరావు సజీవంగా పట్టుకొచ్చి చత్తీస్‌ఘడ్‌లో బూటకపు ఎన్కౌంటర్ పేరుతోటి హత్య చేయడం దుర్మార్గమైనటువంటి చర్యగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ సిపిఐ, సిపిఎం, తెలంగాణ ప్రజా ఫ్రంట్ సంఘాల బాధ్యులు ఎలకంటి రాజేందర్, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్ తెలంగాణ ప్రజాఫ్రంట్ వరంగల్ హనుమకొండ జిల్లాల అధ్యక్షులు జనగాం కుమారస్వామి సిపిఎం పార్టీ బాధ్యులు బాలకృష్ణ తెలంగాణ విద్యావంతుల వేదిక స్రాంతి మల్లేశం తదితరులు మాట్లాడుతూ మధ్య భారతంలోని ఆదివాసి గిరిజన సమాజాన్ని లేకుండా చేయాలనే ఒక దుర్బుద్ధితో ఆదివాసీ ప్రాంతంలో లభ్యమవుతున్న కోట్లాది రూపాయల అటవీ సంపదలు దేశంలో కార్పోరేట్ బహుళజాతి కంపెనీలకు కట్టబెట్టడం కోసం చత్తిస్గఢ్లో నరమేధాన్ని సృష్టిస్తున్నారని ఆదివాసీ సమాజాన్ని కాపాడుతూ ఆదివాసీ ప్రాంతంలో లభ్యమవుతున్న కన్య సంపదను ఆదివాసీ ప్రాంతాలకు కేటాయించాలని పోరాటాలు నిర్వహిస్తున్న ప్రజాస్వామిక వాదులని విప్లవ పార్టీ అయినటువంటి మావోయిస్టు పార్టీని నిర్మూలన చేయాలనే ఉద్దేశంతోటి ఆపరేషన్ కంగారును కొనసాగిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డివిజన్ నాయకులు జక్కుల తిరుపతి కృష్ణ, ఐఎఫ్‌టియు జిల్లా కోశాధికారి గొర్రె ప్రదీప్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటస్వామి, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క, అశోక్, వీరస్వామి, మల్లయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గొంపల్లి మునీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# తడిసిన ధాన్యాన్ని తరుగు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

నర్సంపేట, మే 22, ప్రభాతవార్త

తడిసిన ధాన్యాన్ని తరుగు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ ఈరోజు రబీ సీజన్లో పండిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం తీసుకోవడంలో జాప్యం జరుగుతున్నదని వెంటనే జాబితాన్ని నివారించాలని కోరారు. జిల్లాలో లక్ష పదివేల ఎకరాల వరి పంట పండగ సుమారుగా 2,70,000మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతి వస్తుందని కానీ ప్రభుత్వం ఇప్పటివరకు ఖరీద్ చేసింది లక్ష టన్నులు మాత్రమే చేసిందని పేర్కొన్నారు. ధాన్యం సేకరణ కేంద్రాలు సరైన మౌలిక సౌకర్యాలు లేక కాంటాలు సరిపోను లేకపోవడం కాంటబెట్టిన ధాన్యాన్ని సరైన సమయంలో మిల్లుకు ట్రాన్స్పోర్ట్ చేసే సౌకర్యం లేకపోవడం వలన దాదాపుగా నెల నుంచి ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు సేకరించింది లక్ష 15వేల మెట్రిక్ టన్నులు మాత్రమేనని అన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో ధాన్యము తడిసి ముద్దయిందని కొంతమంది రైతుల ధాన్యం కుప్పలు వరద నీటితో కొట్టుకుపోయయని అని అన్నారు. మంత్రులు తడిసిన ధాన్యాన్ని ఖరీద్ చేస్తామని చెప్పున్నప్పటికీ క్షేత్రస్థాయి అధికారులు రైతాంగాగనికి భరోసా కల్పించుటలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దానివలన రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. కావున కలెక్టర్ కిందిస్థాయి అధికారులకు తగు సూచనలు చేసి రైతాంగానికి మనో నిబ్బరం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, జిల్లా నాయకులు ముంజల సాయిలు, కోడెం రమేష్, పాత్కాల సుధాకర్, పొన్నం రాజు తదితరులు పాల్గొన్నారు.



# అంతరించి పోతున్న జీవజాతి పరిరక్షణకు సమాజంలోని ప్రతి ఒక్కరు పాటుపడాలి

నర్సంపేట, మే 22, ప్రభాతవార్త

అంతరించి పోతున్న జీవజాతి పరిరక్షణకు సమాజంలోని ప్రతి ఒక్కరు పాటుపడాలని నర్సంపేట డివిజన్ ఆఫీసర్ ఉమారాణి అన్నారు. గురువారం నర్సంపేట పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో అంతర్జాతీయ జీవ వైవిధ్య పరిరక్షణ దినోత్సవం, మే22 సందర్భంగా స్థానిక స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆర్డీఓ ఉమారాణి చేతుల మీదుగా జీవ వైవిధ్య పరిరక్షణకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఉమారాణి మాట్లాడుతూ అంతరించి పోతున్న జీవజాతి పరిరక్షణకు సమాజంలోని ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ జీవ వైవిధ్యాన్ని కాపాడుకుందాం అన్నారు. సృష్టిలోని ప్రతీ జీవరాశిని బతుకనిద్దాం, వాటిని కాపాడుకుందాం అన్నారు. జీవ వైవిధ్యం పట్ల ప్రతీ ఒక్కరు అవగాహన పెంచుకొని ప్రకృతిని పరిరక్షించుకునే బాధ్యత మనందరిదీ అని తెలియజేశారు. ప్రతిభా సంస్థ నిర్వాహకులు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం మే 22న ప్రకృతితో సామరస్యం మరియు స్థిరమైన అభివృద్ధి అనే ఇతి వృత్తంతో ఈ దినోత్సవాన్ని జరుపుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట తహసీల్దార్ రవిచందర్ రెడ్డి, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఏఎస్ఆర్ సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, వాలంటీర్ కాసుల వెంకటాచారి, వెంకన్న, ఆఫీస్ ఇంచార్జి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

నల్లబెల్లి, మే 22, ప్రభాతవార్త

నకిలీ విత్తనాలను అమ్మితే చర్యలు తప్పవని టాస్క్‌ఫోర్స్ అధికారి నర్సంపేట సహాయ సంచాలకులు కే. దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లబెల్లి మండల కేంద్రంలో పలు షాపులలో విత్తన దుకాణాలను టాస్క్ ఫోర్సు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాలు అధిక ధరలకు అమ్మవద్దని, విక్రయించినప్పుడు కచ్చితంగా రశీదు ఇవ్వాలని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు రైతు వారిగా విత్తన విక్రయాలను రిజిస్టర్‌లో రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్సు సభ్యులు అయిన వ్యవసాయ అధికారులు, కృష్ణగోపాల్‌రెడ్డిలు, స్థానిక ఎస్ఐ వి.గోవర్ధన్, పోలీస్ సిబ్బంది, స్థానిక వ్యవసాయ అధికారి రజిత, బన్న, డీలర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.



# ఉనికి కోసమే మాజీ ఎమ్మెల్యే పెద్ది తాపత్రయం

నర్సంపేట, మే 22, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తన ఉనికిని కాపాడుకోవడం కోసమే రాష్ట్ర ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు పాలాయి రవికుమార్ విమర్శించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెద్ది సుదర్శన్‌రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం వారి అహంకారానికి నిదర్శన మన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో వర్షాలు వచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడిచినప్పుడే మీరు ఎప్పుడైనా సందర్శించారా అప్పుడు కాంగ్రెస్ నాయకులు ఇలానే విమర్శించారా అని పెద్ది ఆత్మ విమర్శలు చేశారా అని ప్రశ్నించారు. లేని పోని ఆరోపణలు చేసి పబ్బం గుడుపుకోవడం పెద్దికి వెన్నెతో పెట్టిన విద్య అన్నారు. రైతులు వాస్తవాలను గ్రహించాలన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## కొనుగోలు చేసిన ప్రతి విత్తన యొక్క వివరాలు స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయాలి



నర్సంపేట, మే 22, ప్రభాతవార్త

కొనుగోలు చేసిన ప్రతి విత్తన యొక్క వివరాలు స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని నర్సంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు అన్నారు. గురువారం నర్సంపేట రైతు వేదికలో వ్యవసాయ సహాయ సంచాలకులు నర్సంపేట వారి ఆధ్వర్యంలో విత్తన ఎరువులు పురుగుమందుల దుకాణం నిర్వాహకులకు వానకాలం 2025 సీజన్‌కు సంబంధించి అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నర్సంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు మాట్లాడుతూ డీలర్ల వారి లైసెన్స్‌లో ఉన్నా అడ్రస్‌లోనే వ్యాపారం నిర్వహించాలన్నారు. వారు కొనుగోలు చేసిన ప్రతి విత్తన యొక్క వివరాలు స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. రైతుకు తప్పకుండా బిల్లు పూర్తి వివరాలు ఉండేలా చేసుకోవాలన్నారు. బిల్ రైతుకు ఇచ్చేటప్పుడు రైతు సంతకం తప్పక తీసుకోవాలన్నారు. రైతు కోరిన విత్తనం ఇవ్వాలన్నారు. విత్తనాల విక్రయం చేసిన రైతు వివరాలు బిల్ ప్రకారం రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. డీలర్లు కొనుగోలు చేసిన విత్తన యొక్క బిల్లును భద్రపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విత్తన ఎరువులు పురుగుమందులు డీలర్లు మండల వ్యవసాయ అధికారి కృష్ణకుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు అశోక్, శ్యామ్, వినయ్కర్, పోలీసులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్‌గా పరిగణించి ప్రభుత్వం కొనుగోలు చేయాలి

నర్సంపేట, మే 22, ప్రభాతవార్త



రాష్ట్ర ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని గురువారం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కలిసి నియోజకవర్గంలో అకాల వర్షంతో దాదాపు 4వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిందని, అట్టి ధాన్యాన్ని బాయిల్డ్ రైస్‌గా పరిగణించి ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

దుగ్గొండి, మే 22, ప్రభాతవార్త

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి అన్నారు. ప్రభుత్వ హైస్కూల్ ఆధ్వర్యంలో వెంకటాపురం, బండారుపల్లి, బీసీ కాలని గ్రామాల్లో బడిబాట, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకుకోరారు. సర్కారు బడుల్లో చదివితే ఉచిత విద్య పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్నభోజనం అందిస్తుందన్నారు. సర్కారు పాఠశాలల్లో డిజిటల్ తరగతులు ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తారన్నారు. నాణ్యమైన విద్యను అందేవిధంగా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకొని సంఖ్యను పెంచే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె. అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.




# పుష్కరాలకు వచ్చే భక్తులు సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలి..

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులు సురక్షి తంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖేరే పేర్కొన్నారు. గురువారం ఇందుకు సంబంధించి ప్రకటన విడుదల చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వాహనదారులు విధిగా ట్రాఫిక నిబంధనలు పాటించాలని ఎస్పీ సూచించారు. రాత్రి సమయంలో రహదారులపై వాహనాలు నిలిపి ఉంచడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని అన్నారు. వాహన దారులు అతివేగంగా ప్రయాణించరాదని, ఓవర్టేక్ చేయవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఎస్పీ కోరారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పుష్కరాలకు వచ్చే వాహనదారుల కోసం ఇప్పటికే వన్ వే విధానం అమలు చేస్తున్నామని, భక్తులు వన్‌వేకు సహకరించాలని ఎస్పీ కోరారు. పుష్కరాలకు వచ్చే భక్తులు సురక్షి తంగా తమ ఇంటికి చేరుకోవాల నేదే పోలీసు శాఖ అభిమతమని ఎస్పీ వెల్లడించారు.

# నంబాల కేశవరావు ఎన్ కౌంటర్ బూటకం



**భూపాలపల్లి, మే 22, ప్రభాతవార్త :** మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు ఎన్కౌంటర్ పచ్చి బూటకమని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ వివాహ వేడుకలో హాజరైన ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. గతంలో అనేక మందిని ఇలాగే ఎన్కౌంటర్ చేసి చంపారు. ఈ ఎన్కౌంటర్లో విషయంలో చాలా అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. కావున హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి. సమాజాన్ని అగ్నిగుండంగా మార్చేస్తున్నారు, రాజకీయా లు ఉండాలి గాని హత్య రాజకీయాలను ఆపాలని, తలలను వెలకట్టి చంపడం అత్యంత దుర్మార్గమైనదనీ, కేంద్ర ప్రభుత్వం ఈ మానవతా విలువలకు చట్టాలకు విరుద్ధమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపి ఈ నరమేధాన్ని ఆపాలని కోరారు. ఎమ్మెల్సీ కోదండ రాం వెంట శంకర్రావు, పల్లె వినయ్ కుమార్, కామెర గట్టయ్య , పీక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి యువజన విభాగం అధ్యక్షునిగా అరుముల్ల రాజు



**భూపాలపల్లి, మే 22, ప్రభాతవార్త :** సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి యువజన విభాగం అధ్యక్షునిగా అరుముల్ల రాజు నియమితులయ్యారు. ఆయనకు నియామక పత్రాన్ని స్థానిక గోదావరిఖని లోని జనక్ భవన్ యందు యూనియన్ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, "యూనియన్ బలోపేతం మరియు యువ నాయకత్వం అభివృద్ధి కోసం యువజన విభాగం ఏర్పాటు చేయడం జరిగిందని . కార్మిక రంగంలో యువకులు రాణించేందుకు అవకాశాలు కల్పించేందుకు ఐ ఎన్ టి యు సి యువజన విభాగం ఓ ప్రధాన వేదికగా నిలుస్తుందని . యువత కార్మిక చట్టాలు నేర్చుకుని తమ హక్కుల సాధన కోసం చురుకుగా పాలుపంచుకోవాలి" అని తెలిపారు. తన నియామకం పట్ల ఆనందం వ్యక్తం చేసిన అరుముల్ల రాజు మాట్లాడుతూ, "ఈ బాధ్యత నాకు అప్పగించిన యూనియన్ పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే రోజుల్లో ఐ ఎన్ టి యు సి యూనియన్ బలోపేతానికి నిస్వార్థంగా కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ , వైస్ ప్రెసిడెంట్ సదానందం, మహిళా అధ్యక్షురాలు శేషా రత్నం, డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం కృష్ణ, నాయకులు తాటి రాజయ్య, మాజుల రాణి, లలిత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈటెల రాజేందర్‌కు ఘన సన్మానం



**భూపాలపల్లి, మే 22, ప్రభాతవార్త :** మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ గారు సరస్వతీ పుష్కరాలకు వెళ్తున్న సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రం లో బిజెపి నాయకులు కార్యకర్తలు స్వాగతం పలికి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. అనంతరం సరస్వతి పుష్కరాలకు కాలేశ్వరం బయలు దేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిషిదర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కన్నం యుగదీశ్వర్, ఎరుకల గణపతి, బట్టు రవి, దొంగల రాజేందర్, కంబాల రాజయ్య, అజ్మీర రాజనాయక్ ,ఊరటి మునేందర్, మనోహర్ రెడ్డి, నాంపల్లి కుమార్ ,జంజర్ల సురేష్, అజ్మీర సునీత ,లోకేష్, భాగ్య ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు షాక్‌తో కాడెద్దు మృతి

## రూ 80 వేల ఆస్తి నష్టం



**చిట్యాల, మే 22 ప్రభాతవార్త:** మండలంలోని చింతకుంట రామయ్య పల్లి గ్రామానికి చెందిన ఎయ్య సమ్మయ్య అనే రైతుకు చెందిన కోడెద్దు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ తో గురువారం మృతి చెందింది. గ్రామ శివారులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ సమీపంలో మేతకు వెళ్లిన కాడెద్దు ట్రాన్స్ఫార్మర్ కు తగలడంతో షార్ట్ సర్క్యూట్ సంభవించింది. దీంతో కాడెద్దు అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సంఘటనతో తనకు రూ 80 వేల నష్టం జరిగినట్లు బాధిత రైతు సమ్మయ్య విలపిస్తూ చెప్పాడు. సంబంధిత అధికారులు తన కు ఆర్థిక సహాయం చేసే ఆదుకోవాలని రైతు వేడుకుంటున్నాడు.

# అంత్యక్రియల్లో పాల్గొన్న సోమ శాంతకుమార్



**మహాముత్తారం, మే 22, ప్రభాతవార్త** మహాముత్తారం మండలంలోని మీనాజీపేట గ్రామానికి చెందిన జిల్లెళ్ళ రాజమ్మ రేషన్ డీలర్ భూపాలపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డు ప్రమాదంలో గురువారం మృతిచెందింది. కాగా వారి పార్థివా దేహాన్ని మేనజీపేటలో మహాముత్తారం పిఏసి ఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్ పాడే మోసి నివాళులు అర్పించారు. అంత్యక్రియల్లో వారితో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, రేషన్ డీలర్ లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సెంటర్లో రోడ్డు ప్రమాదం

## రోడ్డు దాటుతుండగా మహిళ మృతి

**భూపాలపల్లి రూరల్, మే 22, ప్రభాతవార్త :** అంబేద్కర్ సెంటర్లో రోడ్డు దాటుతుండగా టిప్పర్ లారీ ఢీకొని మహా ముత్తారం మండలం మీనాజీపేట గ్రామానికి చెందిన జిల్లాల రాజమ్మ (65) అనే మహిళ అక్కడిక్కకడే మృతి చెందిది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారము పుష్కరాలకు వెళ్ళడానికి భూపాలపల్లి కి వచ్చి రోడ్డు దాటుతుండగా అదే సమయంలో కాటారం నుండి పరకాల వైపు వెళ్తున్న బొగ్గు టిప్పర్ లారీ టీజీ 28 టీ 3334 కి చెందిన డ్రైవర్ జాగ్రత్తగా నడపడం కారణంగా రోడ్డు దాటుతున్న రాజమ్మను ఢీకొట్టగా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు కొడుకు రామచంద్రం ఇచ్చిన ఫిర్యాదు మేరకు భూపాలపల్లి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# వర్షాభావం వల్ల నివారణకు ప్రత్యేక చర్యలు..

**కాళేశ్వరం, మే 22, ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో కురిసిన భారీవర్షం వల్ల వాహనాల పార్కింగ్ కు షటిల్ బస్ సేవలకు అంతరాయం ఏర్పడగా, గురువారం సరస్వతీ పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తుండటంతో గురువారం ఉదయం నుంచి జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే క్షేత్ర స్థాయిలో పర్యటించి బురదమయమైన పార్కింగ్ స్థలాలకు ప్రత్యామ్నాయంగా ట్రాఫిక్ జామ్ కాకుండా పార్కింగ్ స్థలాలను, హోల్డింగ్ పాయింట్లను వినియోగంలోకి తెచ్చి, భక్తులకు ఇబ్బంది లేకుండా, ట్రాఫిక్ రద్దీ నివారణ కోసం కృషి చేసి చర్యలు చేపట్టారు. కాళేశ్వర తాత్కాలిక బస్ స్టాండ్ నుండి షటిల్ బస్ సేవలను పునరుద్ధరించారు. తాత్కాలిక బస్టాండ్ నుంచి సరస్వతి ఘాట్ వరకు అలాగే దేవాలయ పరిసరాల వరకు ఉచిత షటిల్ బస్సులు రన్ చేపించారు. భక్తులు ఉచిత రవాణా సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.



# బయ్యారంలో ఘనంగా హనుమాన్ జయంతి

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

**బయ్యారం,మే22,ప్రభాతవార్త:** బయ్యారం మండలకేంద్రంలోని స్థానిక రామాలయ ఉత్సవ కమిట ఆధ్వర్యంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాలయ ఉత్సవకమిటీ సభ్యులు, సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డిలు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ చాలీసా, అభిషేకం



ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరైయ్యారు. పూజల అనంతరం భక్తులందరూ జగ్గుతండా, బయ్యారం పురవీదుల్లో ర్యాలీ నిర్వహించారు. కోదండ రామస్వామి ఫంక్షన్ హాలులో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో ఈ కార్యక్రమానికి హాజరైనట్లు తెలిపారు. మంత్రిని కలసిన స్థానిక రైతులు బయ్యారం పెద్దచెరువు అభివృద్ధి చేయాలని కోరారు. అతి త్వరలోనే బయ్యారం పెద్ద చెరువును సందర్శిస్తానని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్, వేల్పుల శ్రీనివాస్, తిరుమల చంద్రారెడ్డి, గుంజ వీరస్వామి, చెరుకుపల్లి నాగమని, వెంకటపతి, బానోత్ రాము, లక్ష్మి, రమేష్, నాగరాజు, శ్రీనివాస్, సుమన్, నర్సయ్య, ఉపేందర్, రవి, వెంకటేశ్వర్లు, మాధవరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన రంజిత్ రెడ్డి

**నెక్కొండ, మే 22, ప్రభాతవార్త** నూతన వధూవరులను టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ఆశీర్వదించారు. గురువారం నెక్కొండ మండల కేంద్రంలో వాసవి ఫంక్షన్ హాల్‌లో దుండి సరోజన రవి దంపతుల కుమారుడు క్రాంతి కుమార్-కావ్య వివాహ వేడుకల్లో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ మండల నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, చల్ల పాపిరెడ్డి, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, వరంగల్ జిల్లా ఎన్ఎస్‌యుఐ డబ్ల్యూ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్, మండల బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సముద్రాల కనకయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యక్రమాల అమలులో జిల్లాను ముందంజలో ఉంచాలి



**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవిరాథోడ్**

**మహబూబాబాద్ టౌన్,మే22,ప్రభాతవార్త:** జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను ముందంజలో ఉంచాలని మహబూబాబాద్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవిరాథోడ్ అన్నారు. గురువారం జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు ప్రభలకుండా మండల పరిధిలో ఎపిడమిక్ టీమ్‌లను ఏర్పాటు చేసుకోవాలని, మూడు నెలల ముందు మందులు తెప్పించుకోవాలని, స్టాఫ్ అంతా సన్నదంగా ఉండాలన్నారు. జాతీయ కార్యక్రమాలు మెటర్నల్ చైల్డ్ హెల్త్, విస్తృత వ్యాది నిరోదక టీకాలు సమీక్షిస్తూ జిల్లాలో డెలివరీ పాయింట్స్ ఏర్పాటు చేయాలని, సాధారణ ప్రసవాలు ప్రొత్సహించాలని, సి సెక్షన్ రేటు తగ్గించాలని, వర్షాకాలంలో వచ్చే వ్యాదులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా వ్యాదులు రాకుండా ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం పెంపొందించాలని పెర్కొన్నారు. అదేవిధంగా ఆయుష్ డిస్పెన్సరీ వైద్యాధికారులు, ఫార్మసిస్టులు, స్టాఫ్‌తో సమీక్షించి మాట్లాడుతూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆయుష్ డిస్పెన్సరీ స్టాఫ్ అందరు కూడా సమయపాలన పాటించాలని ఆయుష్ మందులను కూడా పంపిణీ చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డియంహెచ్‌వోలు డాక్టర్ ప్రమీల, డాక్టర్ సుధీర్‌రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ నాగేశ్వరరావు, డిప్యూటి మాస్‌మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ రాజు, పురుషోత్తం, శారధ, రామకృష్ణ, శ్రీరామ్, అనిల్, హెచ్‌వోలు లోకియా, స్వామి, డిపిఓ నీలోహన, డిడి ఎం రాజ్‌కుమార్, ఎపిడి మాలోజిస్ట్ రవి తదితరులు పాల్గొన్నారు.

# దళితుడిపై దాడి చేసిన నిందితుని అరెస్ట్ చేయాలి

**నల్లబెల్లి, మే 22, ప్రభాతవార్త** దళితుడుపై దాడి చేసిన నిందితుని అరెస్ట్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బొట్ల ప్రతాప్, దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, ఏబిఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ నల్లబెల్లి మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన కలకోటి స్వామి, సాంబయ్య వృత్తి ట్రాక్టర్ డ్రైవర్, ఆదివారం రోజున రేలకుంట గ్రామ శివారులోని సిద్దూరి ప్రభాకర్ రావు భూమిని దున్నేందుకు వెళ్లగా రేలకుంట గ్రామానికి చెందిన ఎలాబోయిన అనిల్,



ఎలాబోయిన రవి అనే వ్యక్తులు కులం పేరుతో దూషించి, దాడికి పాల్పడిన వారిపై ఏసిపిస్పందించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేని పక్షాన దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితుడు కలకోటి స్వామి, రవి, సుమన్, మాట్ల వంశీ, దామెర రవీందర్ పాల్గొన్నారు.


మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు


# భాగ్యరెడ్డి వర్మ ఆశయాలు గొప్పవి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:** జీవితమంతా దళితుల అభివృద్ధికి కృషిచేసిన భాగ్యరెడ్డి వర్మ ఆశయాలు ఎంతో గొప్పవని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. గురువారం భాగ్యరెడ్డి వర్మ జయంతిని పురస్కరించుకొని కలెక్టరెట్‌లో జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారితో కలసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక మార్పు కోసం అనేకమంది గొప్ప నాయకులు కృషి చేశారని అందులో చాలామందికి గుర్తింపు రాలేదని అందులో భాగ్యరెడ్డి వర్మ కూడా ఉన్నారన్నారు. దళితుల పట్ల వివక్ష వీడాలని దానికి విద్య మాత్రమే మార్పు తీసుకొస్తుందనే సంకల్పంతో అనేక పాఠశాలలను ప్రారంభించారన్నారు. సొంతంగా సామాజిక సంస్థను నెలకొల్పి ప్రజల్లో చైతన్యానికి నాంది పలికారన్నారు. ఎటువంటి విద్యా ప్రమాణాలు లేని ఆ రోజుల్లోనే వీటన్నింటిపై పోరాటం చేసిన మహోన్నత వ్యక్తులను స్మరించుకోవడం, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు స్ఫూర్తి పొంది కృషిచేయాలన్నారు. గురుకులాల్లో పిల్లలను గొప్పగా తీర్చిదిద్దావచ్చని వాటి ద్వారా విద్యార్థుల భవిష్యత్తు మెరుగ్గా ఉంటుందని చెప్పిన మొదటి వ్యక్తి నూకల రాంచంద్రారెడ్డి అని అన్నారు. ఇటువంటి మహనీయుల జయంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నర్సింహస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులను హత్య చేయడం దుర్మార్గం

**-ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలుపుదల చేయాలి**

**-పలు సంఘాల డిమాండ్**

**మహబూబాబాద్ అగ్రికల్చర్,మే22,ప్రభాతవార్త:**



మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు 30మందికి పైగా మావోయిస్టులను హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, ఏఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, సిపిఐ(ఎం.ఎల్)మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవిలు అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలుపుదల చేసి చత్తీస్‌ఘడ్‌లో శాంతి నెలకొల్పాలన్నారు. శాంతి చర్చలకు మావోయిస్టులు ప్రభుత్వాన్ని పదేపదే కొరినా స్పందించకుండా చత్తీస్‌ఘడ్ ఆదివాసీ ప్రాంతంలో మోడీ ప్రభుత్వం నరమేదాన్ని సృష్టిస్తుందన్నారు. అడవి నుండి ఆదివాసీలను ఖాళీ చేయించి అటవీ సంపదను కార్పోరేట్లకు దొచి పెట్టడానికి ఆపరేషన్ కగార్‌ను చేపట్టిందని బలగాలను వెంటనే వెనక్కి రప్పించి ప్రభుత్వం చేస్తున్న హత్యలపై సుప్రింకోర్టు న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేస్తున్న నరమేధాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మెట రాజమౌళి, హేమనాయక్, దుడ్డెల రామ్మూర్తి, ఉపేందర్, బిల్లకంటి సూర్యనారాయణ, ముంజంపల్లి వీరన్న, బండారి ఐలయ్య, మురళీకృష్ణ, నందగిరి వెంకటేశ్వర్లు, ఊకె పద్మ, సత్యనారాయణ, లింగ్య, దేవేందర్, శ్రీధర్, సక్రు, చైతన్య, లింగన్న, తిరుపతమ్మ, యాకన్న, రాకేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు పురుగుమందులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి**

**విజయనిర్మల**

నర్సింహుల పేట, మే22 ప్రభాతవార్త :
నకిలీ విత్తనాలు నకిలీ పురుగు మందులు విక్రయిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం విజయనిర్మల అన్నారు గురువారం మండల కేంద్రంలోని జయలక్ష్మి ౖ ఆగ్రో రైతు సేవ కేంద్రం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఎరువుల షాపులను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి తనిఖీలు స్టాక్ రిజిస్టర్లు బిల్లు బుక్స్ లైసెన్స్ మరియు యూరియా డిఏపి యొక్క బ్యాలెన్స్ వివరాలను ఈ పాస్ స్టాకు తో సరిగా ఉన్నాయో లేదో అని తనిఖీ నిర్వహించి అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన మేరకు వానాకాలం సీజన్ దృష్టిలో పెట్టుకొని ఎవరైనా డీలర్లు రైతులకు ఎరువులు విత్తనాలు విక్రయించేటప్పుడు నకిలీ విత్తనాలు గాని పురుగుమందులు కానీ ఎలాంటి రసీదులు లేకుండా విక్రయించిన ప్రభుత్వం నియంత్రించిన



ధర కంటే ఎక్కువ అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వ్యవ సాయ శాఖ అధికారి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాడేమోసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఇనుగుర్తి ప్రభాతవార్త మే 22:



గడ్డి మందు తాగి హోంగార్డు మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన సత్తూరి యాదగిరి కుమారుడు సత్తూరి అశోక్ 37 ఖమ్మం టౌన్ లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తుండగా ఈనెల 16 శుక్రవారం రోజున గడ్డి మందు సేవించాడని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని యశోద దావకానకు తరలించారు చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందగా వారి అంత్యక్రియలు స్వగ్రామం ఇనుగుర్తి మండల కేంద్రంలో గురువారం నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మరియు ఆప్తమిత్రుడు సత్తూరి యాదగిరి కుమారుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న రాజ్యసభ సభ్యులు రవిచంద్ర హాజరై మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసి వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని మనోధర్యం కల్పించాడు వారి వెంట వద్దిరాజు చిన్న వెంకన్న,భిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య,పిఏసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న,గండు నాగయ్య, మలిశెట్టి రవి,మామిడి శోభన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఛలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

కేసముద్రం, మే 22, ప్రభాతవార్త:
తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వచ్చే నెల 2లోగా ప్రభుత్వం అమలు చేయాలని ఫోరం మండల అధ్యక్షుడు చాగంటి కిషన్ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా కేసముద్రంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఈనెల 25న హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం చేయాలని కోరారు. ఉద్యమకారుల గుర్తింపుకు ప్రత్యేక కమిటీ వేయాలనే డిమాండ్‌తో పాటు ప్రభుత్వం ముందు ఉంచిన పలు డిమాండ్లను వెంటనే అమలు చేయాలన్నారు.

## ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు

మరిపెడ,మే22,ప్రభాతవార్త:
మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని రామాలయంలో గురువారం సీతారామాంజనేయ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ, విశ్వ హిందూపరిషత్ మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రీహనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మరిపెడ ప్రధాన జాతీయ రహదారిపై కార్గిల్ సెంటర్ నుండి రాజీవ్‌గాంధీ విగ్రహం వరకు ఏకరూప దుస్తులు ధరించి భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. భక్తిపాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ ప్రజలను అలరించారు. దీంతో రామాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు హనుమాన్ చాలీసా కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వామివారి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీదివీదిన ఇంటింటికి తిరుగుతుండడంతో భక్తులు టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.



## గ్రామాల అభివృద్ధి
## కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

నర్సింహులపేట 22 ప్రభాత వార్త:



గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కే రణధీర్ రెడ్డి అన్నారు గురువారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ఎస్సీ కమిటీ హాల్ భవనానికి భూమి పూజ నిర్వ హించి అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంకు వచ్చిన అనంతరం గ్రామాల అభివృద్ధికి డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో గ్రామాలను ఆదర్శంగా అతిథించడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ పి ఆర్ ఏ ఈ సుగుణ కార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహబూబ్ ఖాన్ బేతమల్ల వెంకన్న గుండ గాని వెంకన్న సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

మహబూబాబాద్ టౌన్,మే22,ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇళ్లను నిరుపేదలకు కేటాయించి ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆయా సంఘాల నాయకులతో కలసి జిల్లా కలెక్టర్‌కు సంబంధిత వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇండ్ల కేటాయింపులో అధికార పార్టీ జోక్యాన్ని నివారించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రతిపాదికన నిరుపేదలకు ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభల ఆమోదంతో కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో
## పాత వాహనాల విడిబాగాల వేలంపాట

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:
జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఆర్.ఐ స్టోర్స్, ఆర్‌ఏ మెకానికల్ విభాగం వద్ద పనికిరాని పాత వాహన బాగాలు, ఇతర పరికరాలను ఈ నెల 26న జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో వేలం పాట నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ గురువారం తెలిపారు. వేలం పాటలో వాహన విడి భాగాలు, ట్యూబులతో కూడిన టైర్లు, బ్యాటరీలు, ఇంజన్ ఆయిల్, ఖాళీ ఆయిల్ డబ్బాలు, సిపియు, యుపిఎస్, మానిటర్లు, ప్రింటర్లు, కీబోర్డులు, ట్యాబ్‌లు, జనరేటర్స్, ఈ వేస్టేజ్, డ్రాగన్ లైట్లు,టెంటేజ్ వస్తువులు, టేబుళ్లు, కూర్చిలు, అల్మారాలు, రాక్‌లు, ఇతర ఫర్నిచర్‌లకు వేలంపాటు నిర్వహించనున్నారు. వేలంలో పాల్గొనే వారు వ్యక్తులు, ఫర్మ్‌లు, స్క్రాప్ డీలర్లు, సంబంధిత సంస్థలు సమయానికి హాజరుకావాలని కోరారు. పూర్తి వివరాలకు 9963966516,9912286084 నెంబర్లను సంప్రదిం చాలన్నారు.

# తొర్రూరు వార్త

## ఘనంగా హనుమాన్ జయంతి

నెల్లికుదురు,మే 22, ప్రభాతవార్త:






మండలంలోని వివిధ గ్రామాల్లో హనుమాన్ జయంతిని పురష్కరించుకుని జయంతి ఉత్సవాలు నిర్వహించారు.కాగ మండల కేంద్రంలోని అనుమంతుని గడ్డలో వెలిసిన ఆంజనేయస్వామి ఆలయంలో మండల కేంద్రంలోని మున్నూరుకాపుల ఆధ్వర్యంలో గురువారం హనుమన్ జయంతిని అత్యంత వైభోవంగా,ఘనంగా నిర్వహించి, మహాఅన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మున్నూరుకాపులు మాట్లాడుతూ....చట్టుపక్కల పోలాల మద్య ఎంతో ఆహ్లాదకరంగా ఉన్నటువంటి అనుమంతుని గడ్డ అంజనేయస్వామిని అనేక సంవత్సరాలుగా హనుమాన్ భక్తులుగా మున్నూరుకాపులుగా మేము సేవలందిస్తున్నామన్నారు.కోరినకోర్కెలు తీర్చే మహిమాన్విత అంజనే యస్వామికి హనుమాన్ జయంతి రోజున మహా అన్నధానంతో పాటు జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారిందని,హనుమన్ జయంతిని నిర్వహిస్తున్పందుకు ఎంతో సంతృప్తిగా ఉంటుందన్నారు.హనుమాన్ జయంతిని పురష్కరించుకుని హనుమాన్‌కు మండల కేంద్రానికి చెందిన సలుగు హన్మంతు.పద్మ దంపతుల కుటుంబం తరుపున ప్రత్యేకంగా చేయించిన గదను ఆలయంలో బహుక రించారు.ఈ కార్యక్రమంలో పలువురు మున్నూరుకాపులు, గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు రైటప్:మాట్లాడుతున్న కలెక్టర్

## ధాన్యం కొనుగోళ్లను
## వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:
ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టరన అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు,మూడు రోజులుగా జిల్లాలో వాతావరణ మార్పుల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రెండు,మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ఉద్యోగులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లాలో గతేడాది కంటే నాలుగు రెట్లు అధికంగా ధాన్యం దిగుబడి అయినా ఇప్పటి వరకు 90శాతం కొనుగోళ్లు పూర్తిచేశామని మిగిలిన కేంద్రాల ద్వారా ధాన్యంకొనుగోళ్లు చేసి రవాణా వేగవంతంగా పూర్తిచేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వెరిఫికేషన్ చేయాలని అర్హులైన వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం పనుల్లో భాగంగా జిల్లాలో 41నూతన గ్రామపంచాయతీ భవనాలు, సెగ్రిగేషన్ షేడ్స్, ప్లాస్టిక్ వేస్ట్ మెనేజ్‌మెంట్ ప్లాంట్స్‌ల నిర్మాణం కోసం స్థలాలను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, హౌజింగ్ పిడి రాజయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్ సూపరింటెండెంట్ దామోదర్‌రెడ్డి, ఎంపిడిఓలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.



## నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

*గూడూరు, మే 22, ప్రభాతవార్త*

వ్యవసాయశాఖ జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధనలు ఉల్లంఘించి వ్యవహరిస్తే విత్తనాలు, ఎరువుల డీలర్లపై చట్టపరమైన చర్యలు తప్పవని మహబూబాబాద్ ఎడిఎ అజ్మీర శ్రీనివాస్ అన్నారు. మండలంలోని



ఎరువులు, విత్తన డీలర్లకు గూడూరు రైతువేదిక భవనంలో గురువారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పలు సూచనలు చేసారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు మాత్రమే విక్రయించాలని, దుకాణ నిర్వహణ అనుమతి పత్రాలను బయటకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. స్టాకు రిజిష్టర్ల నిర్వహణతో పాటు వివరాలను బోర్డులపై ప్రతి నిత్యం రాసి పెట్టాలన్నారు. రసాయనిక ఎరువులను పిఓఎస్ ద్వారా విక్రయిస్తూ ప్రతి రైతుకు నగదు బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. దుకాణాల్లో క్రయవిక్రయాలకు సంబంధించి ప్రతినెలా క్రమం తప్పకుండా వ్యవసాయాధికారులకు అందజేయాలన్నారు. ఎమ్మార్పీకి మించి విక్రయాలు జరపవద్దన్నారు. ఈ సమావేశంలో ఎఓ అబ్దుల్‌మాలిక్, టెక్నికల్ ఎఓ రాజు, ఎఇఓలు పాల్గొన్నారు.

## పదోన్నతులకు అడ్డుగా ఉన్న జిఓను రద్దు చేయాలి

*గూడూరు, మే 22, ప్రభాతవార్త*

ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు పదోన్నతుల విషయంలో అడ్డుగా ఉంటున్న జిఓ 2ను రద్దు చేయాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయసంఘం జాతీయ ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్య డిమాండ్ చేసారు. స్థానిక బాలుర ఉన్నతపాఠశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో



సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. అడ్వక్కసీ విధానం వల్ల ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు వారి పదవీ విరమణ వరకు తీరని అన్యాయానికి గురికావాల్సి వస్తున్నదన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తించదని చెపుతున్నారన్నారు. పదోన్నతి విషయంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు ఉన్న మెరిట్‌ను పరిగణలోకి తీసుకోని పరిస్థితి ఉందన్నారు. ఈ విధానాన్ని రద్దు చేయాలన్న డిమాండ్‌తో తొలిదశలో రాష్ట్ర వ్యాప్తంగా 30వేల మంది ఉపాధ్యాయులతో సంతకాల సేకరణ జరుగుతున్నదన్నారు. జిఓల అమలుకై చేసే పోరాటంలో ఉపాధ్యాయులందరూ ఒకే వేదిక ద్వారా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మోకాళ్ల వెంకన్న, మేడ వసంత, వినయ్‌కుమార్, ఈకె లక్ష్మయ్య, వాంకుడోతు గోపినాథ్, డి పగడయ్య, ప్రభాకర్, ఆదినారాయణ, వి వసంత, లావణ్య, యశోద, సారమ్మ, సుభద్ర, రాజేశ్వరి పాల్గొన్నారు.

## గూడూరులో తిరంగ ర్యాలీ

*గూడూరు, మే 22, ప్రభాతవార్త*

ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో గురువారం గూడూరులో జాతీయజెండాలతో తిరంగర్యాలీ నిర్వహించారు. ఈ




ఆపరేషన్‌లో తమ సాహసాన్ని ప్రదర్శించిన త్రివిధ దళాలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ నినదించారు. స్థానిక జెడ్పీహైస్కూల్ నుండి ప్రధాన రహదారిపై బస్టాండ్ సెంటర్ మీదుగా మండల పరిషత్ కార్యాలయం వరకు భారీ జాతీయ జెండాతో ఈ తిరంగర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో సైనిక యూనిఫాంతో పాల్గొన్న ఓ చిన్నారి అందరినీ ఆకట్టుకున్నాడు. సైనిక వందన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో అరవింద కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్, మాజీ ఎంపిపిలు నూనావత్ రమేష్‌నాయక్, చెల్పూరి వెంకన్నలతో పాటు పలువురు యువకులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 22 ప్రభాతవార్త :*

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్



సైన్స్ కళాశాలలో 16సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బోధ నేతర సిబ్బంది ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఇందులో ప్రధానంగా గత ఆరేడు నెలలుగా కళాశాలకు సహాయక రిజిస్టర్ లేరని, కళాశాల వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా కళాశాలలో అందంగా తీర్చిదిద్దడం కోసం కావలసిన నిధులను సమకూర్చాలని, అదేవిధంగా పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని బోధ నేతల సిబ్బంది సంఘం అధ్యక్షులు భూక్య రాజు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ వైస్ ఛాన్సర్ కళాశాలలోని సమస్యలను పరిష్కరించుటకు సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.




## ఆదివాసీల సంప్రదాయం ఇప్పనూనె

*గంగారం 22 మే ప్రభాతవార్త*

ఆదివాసీల వంటల్లో ప్రత్యేకంగా వినియోగించే సంప్రదాయ ఇప్ప నూనె కోసం ఇప్ప గింజలను సన్నదం చేస్తున్న దృశ్యం గంగారం మండలం మడగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ చుంచ వెంకట్ లక్ష్మీ ృ గురువారం ప్రభాతవార్త కెమెరాకు చిక్కింది ఆదివాసీలు ఎలాంటి రంగాల్లో రాణించిన ఎన్ని బోగా బాగ్యాలు అనుభవించినా ఆదివాసీల తమ జాతి యొక్క ఆచార ఆహార అలవాట్లను జీవన శైలిని మర్చిపోరనే నిర్ధారణకు ఇదొక్క మచ్చుతునక



## ఉమ్మడి వరంగల్ జిల్లా సదస్సును విజయవంతం చేయాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 22 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ అతిథి గృహం వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి అధ్యక్షులుగా ఎమ్మార్పీఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ, జాతీయ డా.సంకినేని వెంకట్, పుట్ట రవి, బుర్రి సతీష్ హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా మన నాయకున్ని ఆత్మీయంగా ఘనంగా సత్కరించుకోవాల్సిన అవసరం ఉన్నదని, అందుకోసం జూన్ చివరి వారంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్లో నిర్వహించబోయే ఆత్మీయ అభినందన సభను నిర్వహిస్తున్నామని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30సంవత్సరాలుగా సమాజంలో అనేక అవమానాలు అవహేళనకు గురవుతున్న మాదిగలకు అస్తిత్వాన్ని ఆత్మగౌరవాన్ని హక్కులను సాధించి పెట్టి సమాజంలో 30ఏళ్లుగా అనేక సామాజిక ఉద్యమ పోరాటాలను నిర్మించి ప్రజలకు సంక్షేమ పథకాల రూపంలో మేలుచేసిన ప్రజా నాయకుడిగా భారత ప్రభుత్వం గుర్తించి తన ప్రజా ఉద్యమ పోరాటాలకు గుర్తుగా దేశ అత్యున్నత పౌర పురస్కారం పద్మశ్రీ అవార్డును ప్రకటించడం మనజాతికి అత్యున్నత గౌరవం అంబేద్కర్ రిజర్వేషన్లు తీసుకువస్తే ఆ తెచ్చిన రిజర్వేషన్లను ఎస్సీ వర్గీకరణతో అందరికీ పంచి మందకృష్ణ మాదిగ చరిత్రకు ఎక్కాడని స్పష్టం చేశారు. ఆత్మీయ అభినందన సభను విజయవంతం చేయడం కొరకై ఈనెల 24న కాకతీయ యూనివర్సిటీలో సెనేట్ హాల్లో నిర్వహించబోయే ఉమ్మడి వరంగల్ జిల్లా సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బొక్కల నారాయణ మాదిగ, గంగరపు శ్రీనివాస్ మాదిగ, బొడ్డు శాంతి సాగర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## గూడూరులో ఘనంగా హనమాన్ జయంతి

*గూడూరు, మే 22, ప్రభాతవార్త*

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం గూడూరులో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈమేరకు స్థానిక ఆంజేయస్వామి ఆలయం వద్ద స్థానిక హనుమాన్ దీక్షా స్వాములు మూకుమ్మడిగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామికి అభిషేక వేడుకలు నిర్వహించి హనుమాన్ చాలీసా, దండకం పారాయణం చేసారు. ఆ తర్వాత హనుమాన్ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముగించిన తర్వాత స్థానిక సనాతన శివాలయంలో హనుమాన్ స్వాములు ఇరుముడి ధరించి పుణ్యక్షేత్రాలకు తరలివెళ్లారు. గురుస్వామి మేర్గ మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాల్లో మడిపెద్ది శ్రీనివాస్, బల్సుకూరి సంపత్, పెసరి నాగస్వామి, దేసు సురేష్, దయ్యాల ఉపేందర్, కుంచపు సాంబయ్య, మెరెడ్డి చంద్రశేఖర్, బత్తిని శంకర్, పింగిలి హైందవ్, పాపని రమేష్, గంట స్వాములు, గద స్వాములు పాల్గొన్నారు.



# ప్రపంచ సుందరీమణులతో ఐకెపి సక్సెస్ స్టోరీ ల ప్రదర్శన

## ప్రపంచ సుందరిమణులతో ప్రతిభను చాటిన వరంగల్ జిల్లా ఉత్తమ మహిళలుఓరుగల్లు మహిళల ప్రతిభను అభినందించిన మంత్రి సీతక్క

*వరంగల్ కలెక్టరేట్ మే 22 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ సుందరీమణులతో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఉత్తమ ఎంటర్ప్రెనర్ ల సక్సెస్ స్టోరీల ప్రదర్శన గురువారం హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహిళలు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. వరంగల్ జిల్లా నుండి వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన కొంగ రజిత ఉత్తమ ఎంటర్ప్రెనర్గా పాల్గొని తాను ఒక పేద కుటుంబం నుండి స్వయం సహాయక సంఘాల ఆర్థిక తోడ్పాటుతో స్వయం ఉపాధి రంగంలో తాను సాధించిన సుస్థిరత గురించి వివరించడం జరిగింది. తన ప్రతిభను పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి మంత్రి ధనసరి సీతక్క అభినందించారు. రజిత తో పాటు జిల్లా సమైక్య ప్రతినిధులు హైమావతి భాగ్యలక్ష్మి ్మ, ధనలక్ష్మి ్మ ఓరుగల్లు మహా సమైక్య ప్రతినిధులు అరుణ సునీత మీనా తదితరులు పాల్గొన్నారు







## ప్రధాని మోడీచే వరంగల్ రైల్వే స్టేషన్ ప్రారంభం

*వరంగల్ బ్యూరో , ప్రభాత వార్త*

వరంగల్ జిల్లా అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పునరాభివృద్ధి చెందిన వరంగల్ రైల్వేస్టేషన్ ను గురువారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించనున్న నేపథ్యంలో వరంగల్ రైల్వేస్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు భూపతి శ్రీనివాస రాజు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ,ఎంపీ లు డీకే అరుణ,ఈటల రాజేందర్, కడియం కావ్య, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే లు రేవూరి ప్రకాశ్ రెడ్డి , కే ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే, రైల్వే ఉన్నత అధికారులు పాల్గొన్నారు.



## కాలనీలు ముంపునకు గురికాకుండా చర్యలు చేపట్టండి

### వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కమిషనర్ తో కలిసి 55, 56వ డివిజన్ లలో క్షేత్రస్థాయి పర్యటనలు....

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

కాలనీలు ముంపునకు గురికాకుండా చర్యలు చేపట్టాలని వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. గురువారం వర్ధన్నపేట నియోజక వర్గ పరిధి లోని 56 వ డివిజన్ జవహర్ నగర్ నాలా పోచమ్మ గుడి ప్రాంతం గోపాల్ పూర్ చెరువు తో పాటు 55 వ డివిజన్ నక్షత్ర కాలనీ ప్రాంతాల్లో కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి క్షేత్ర స్థాయిలో నాలా ల్లో చేపట్టనున్న డిసిల్టింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ పరిధిలోని నాలాలలో పూడిక తొలగింపు ప్రక్రియ చేపట్టి వేగవంతంగా పూర్తిచేయాలని జవహర్ నగర్ పోచమ్మ గుడి ప్రాంతంలో గల నాలాపై భాగం లో ఫుట్ ఓవర్ బ్రీడ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు.గోపాల్ పూర్ చెరువు ప్రాంతం లో పర్యటించిన క్రమం లో ఆ ప్రాంతం లో జంగిల్ క్లియరెన్స్ చేసి చెట్లు నాటాలన్నారు. హైడ్రా తరహాలో నగరం లో వాడ్రా రానుందని తదుపరి ఎఫ్ టి ఎల్ జోన్ లోని ప్రాంతాలను గుర్తించి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.అనంతరం మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ తరపున ఈ ప్రాంతం లో డిసిల్టింగ్ చేపట్టి శానిటేషన్ వారిచే శుభ్రం చేయించడం జరుగుతుందని నగరం ముంపుకు గురికాకుండా నగరం లోని నాలా లలో డీసిల్టింగ్ చేపట్టాలని వడ్డేపల్లి మత్తడి నుండి వచ్చే నాలా జవహర్ నగర్ వద్ద ముంపుకు గురికాకుండా చూడాలని స్థానికుల కోరిక మేరకు గోపాల్ పూర్ చెరువు ప్రాంతం లో క్లీనింగ్ చేపట్టిన తర్వాత ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామన్నారు. 55 వ డివిజన్ నక్షత్ర కాలనీ లో పర్యటించే క్రమం లో స్థానికులు పలు సమస్యలను మేయర్ ఎమ్మెల్యే ల దృష్టికి తీసుకురాగా స్పందించిన ఇరువురు కాలనీ వాదులు ఐక్యం గా ఉండాలని వీరి కోరిక మేరకు ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తిస్తారని కార్పొరేషన్ నిధులతో డ్రైనేజీ ఏర్పాటు కు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సిరంగి సునీల్ కుమార్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్ ఈ ఈ లు రవికుమార్ సంతోష్ బాబు డి ఈ లు రవి కిరణ్ రాజ్ కుమార్ ఏ ఈ లు సతీష్ రాగి శ్రీకాంత్ సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఈటలకు స్వాగతం పలికిన బిజెపి నాయకులు

*పరకాల మే 22 (ప్రభాత వార్త)*

బీజేపి జాతీయ నాయకుడు మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ కు పరకాల బిజెపి నేతలు ఘన స్వాగతం పలికారు. గురువారం అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రూ.25.41 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన వరంగల్ రైల్వే స్టేషన్ ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా ప్రారంభోత్సవంలో పాల్గొన్న మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు తో కలిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరిగే సరస్వతి పుష్కరాలకు వెళుతున్న క్రమంలో పరకాల పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల అంబేద్కర్ సెంటర్ వద్ద ఆయన కు ఘనంగా స్వాగతం పలికి శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్ లాల్, పరకాల రూరల్ అధ్యక్షుడు కాసగాని రాజ్ కుమార్, నడికూడ మండల అధ్యక్షుడు ఎరుకల దివాకర్, సీనియర్ నాయకులు ఎర్ర రామన్న, చందుపట్ల రాజేందర్ రెడ్డి, కుక్కల విజయ్ కుమార్ సంఘ పురుషోత్తం బాసాని సోమరాజ్ ,కుంట మల్ల గణేష్, ఆకుల రాంబాబు, పావుశెట్టి శ్రీనివాస్, ముత్యాల దేవేందర్, కందుకూరి గిరిప్రసాద్ ,ధర్నా సునీల్ ,సారంగ నరేష్, పల్లెబోయిన భద్రయ్య, చంద్రిక అశోక్ ,గాజుల రంజిత్ ,ఆర్పీ సంగీత బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర జీవ వైవిధ్య మండలి పోటీల్లో హనుమకొండ జిల్లాకు బహుమతి

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం మే 22 :*

అంతర్జాతీయ జీవవైవిద్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జీవవైవిద్య మండలి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని బిర్లా సైన్స్ సెంటర్ లో, పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక ( యునైటెడ్ ఫోరం ఫర్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ) వరంగల్ జిల్లాకు బహుమతిని ప్రకటించారు.పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక వారు నిర్వహించిన అనేక పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు గాను, శ్రీ.కాళీచరణ్( ఐఎఎస్) సెక్రటరీ, తెలంగాణ జీవ వైవిధ్య మండలి మరియు డాక్టర్ సి.సువర్ణ (ఐ ఎఫ్ ఎస్) ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ చేతులమీదుగా ప్రశంసా పత్రం,మెమెంటో అందజేసి అభినందనలు తెలిపారు.ఈ పురస్కారం రావడం జిల్లాకు గర్వకారణం అని, తమ సంస్థకు నూతన ఉత్సాహాన్ని కలిగిస్తుంది ఇంకా చాలామందికి ప్రేరణగా నిలుస్తుంది అని అధ్యక్షులు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కె.పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి టి.శ్రవణ్ కుమార్,ఇ.సి మెంబర్ వి.శ్రీనివాస్ పాల్గొన్నారు.




## ఎంపీడీఓ కార్యాలయం సందర్శించిన అదనపు కలెక్టర్

*లింగాలఘణపురం, మే 22 ప్రభాతవార్త :*

లింగాలఘనపూర్ ఎంపీడీఓ కార్యాలయాన్ని గురువారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం పథకం, ఉపాధిహామీ పనులపైన అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువవికాసం పథకంకి సంబందించిన వెరిఫికేషన్, ఆన్లైన్ నమోదు ప్రక్రియ త్వరగా పూర్తికావాలన్నారు.ఉపాధి హామీ పనులకు సంబందించి కూలీల కనీస వేతనం ఎక్కువ పడేటట్టుగా అవగాహన కల్పించాలని,ఎక్కువ మంది లేబర్‌కి పని కల్పించాలన్నారు.రానున్న వర్షాకాల నేపథ్యంలో ఎక్కడెక్కడ మొక్కలు నాటుతున్నారని.. ఇందుకు సంబందించి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 22



హనుమాన్ జయంతి సందర్భంగా నార్కెట్‌పల్లి పట్టణ కేంద్రంలో గల శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారునకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధిని, బలాన్ని, కీర్తిని, ధైర్యాన్ని ప్రసాదించే హనుమాన్ నిరంతర సేవా భావం, ధైర్యం, భక్తిని స్మరించుకునే పవిత్ర రోజు నేటి విశిష్టతను పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలదరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉషయ్య

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 22



సర్వ మానవాళికి సకల విజయాలను, అభయాలను కలిగించే శ్రీ రామభక్త హనుమాన్ జయంతి వేడుకలను గురువారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఉత్సవాలలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి శ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి అందరికి సకల శుభాలను లకిగించాలని కోరుకున్నారు.

## సేవా భావానికి ప్రతీక ఆంజనేయ స్వామి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 22

జీవనపర్యంతం శ్రీరాముని పరమ భక్తునిగా సేవలందించి రామబంటు అనే బిరుదును పొందిన శ్రీశ్రీ ఆంజనయేస్వామి సేవా భావాన్ని స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత వారు చేసే పనిలో అంకిత భావం మరియు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు యువనాయకులు చిరుమర్తి మనోజ్.గురువారం హనుమానన జయంతి సందర్భంగా పట్టణ కేంద్రంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాలవిరమణకు బయలుదేరిన హనుమాన్ స్వాములు

గుండాల, మే 22 ప్రభాతవార్త

: గత 41 రోజులుగా హనుమాన్ మాల ధరించిన హనుమాన్ స్వాములు మాల విరమణకు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి పుణ్యక్షేత్రానికి బయలుదేరారు .మండలంలోని మరిపడగ గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో గత నలభై ఒక్క రోజులుగా హనుమాన్ మాల ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ 2సందర్భంగా ఆంజనేయస్వామికి సింధూర వేసి ఆలయంలో హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలపూజలు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయఅర్చకులుశంకరచారీ ,రామాచారి ,హనుమాన్ మాలధార స్వాములు గురుస్వామి బండారిసుభాష్ ,మాజీ సర్పంచ్ దుంపల శ్రీనివాస్ స్వామి, శ్యామల ఉప్పలయ్య ,సింగారంసొమ్మల్లు ,ఉడుత యాకన్నా, తేరాల మహేందర్,పసునూరి సోమనారాయణ ,రెడ్డి రాజులక్రాంతి, వంగరి సతీష్ ,లింగంపల్లి పరుశరాములు,గూడెపు తేజ, పరుశరాములు ,లింగంపల్లి మహేష్,జెరిపోతుల వెంకటేష్, నరసింహులు, మనీ. మధుతదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ మండల మహాసభ మే 23న

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 22

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల ఏడవమహసభ నార్కట్పల్లిలోని లిటిల్ ఏంజెల్ హై స్కూల్ ఆవరణలో జరుగుతున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్ తెలిపారు.ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి, లీలిది నెల్లికంటి సత్యం హాజరగుచున్నారు.కావున ప్రతినిధులు,ప్రజాసంఘాల బాధ్యులు సకాలంలో హాజరు కాగలరని ఆయన కోరారు.

## నూతన ఈ పాస్ యంత్రాల పంపిణీ

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 22



నార్కెట పల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కోరమాండల్ కంపెనీ సౌజన్యంతో నార్కెట్ పల్లి, చిట్యాల, కట్టంగూర్, శాలి గౌరారం మరియు మునుగోడ్ మండల రిటైల్ ఎరువుల డీలర్లకు నూతన అధునాతనమైన ఈ పాస్ యంత్రాల పంపిణీ కార్యక్రమంలో నకిరేకల్ ఇన్‌ఛార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ జానిమియా పాల్గొని డీలర్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ 2018 లో అందించిన యంత్రాల కంటే అధునాతనమైన ఈ పాస్ యంత్రాలను రైతు సేవలో ఉపయోగించాలని, తద్వారా డీలర్లు ఎప్పటికప్పుడు రైతుల ఆధార్ తో ఈ పాస్ యంత్రం లో రైతులకు విక్రయించిన ఎరువులను నమోదు చేయాలని కోరినారు. దీనివల్ల కేంద్రం నిర్వహించే ఎఫ్ఎమ్ఎస్ (ఫర్టిలైజర్ మేనేజ్మెంట్ సిస్టమ్) పోర్టల్ లో ఎరువుల నిల్వల పారదర్శకత వల్ల రాష్ట్రానికి రావలసిన ఎరువులు సకాలంలో వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్కెట్ పల్లి, చిట్యాల మరియు మునుగోడ్ మండల వ్యవసాయ అధికారులు గౌతమ్, గిరి బాబు, పద్మజ ,కోరమాండల్ కంపెనీ సేల్స్ అధికారి సతీష్,డీలర్లు పాల్గొన్నారు

## పట్టణ అధ్యక్షునిగా నామినేషన్ వేసిన కారు పోతుల వెంకన్న

మోత్కూర్ మే 22 ప్రభాతవార్త

మోత్కూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం పట్టణ అధ్యక్షునిగా కారుపోతుల వెంకన్న గౌడ్ నామినేషన్ పత్రాలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డికి అబ్జర్వర్ పులి అనిల్ కుమార్, ధన్వంతరి అందజేశారు. మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రం కావడంతో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షునికి ఎంపిక కోసం నిర్వహిస్తున్న ఎన్నికల్లో ఉత్కంఠం నెలకొంది. ప్రస్తుతం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న జి రామచంద్ర గౌడ్ కూడా మరోసారి అధ్యక్షులు కావడానికి పోటీ పడుతున్నారు. దీనితో రామచంద్ర గౌడ్ మధ్య కార్పోతుల వెంకన్న గౌడ్ మధ్య ఎన్నిక ఉత్కంఠ నెలకొంది. అధిష్టానం ఎమ్మెల్యే ఆశీర్వాదాలు ఎవరికి ఉంటాయని కార్యకర్తలు ఎదురు చూడడం గమన్హార్వం. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, బీసు శ్రీకాంత్ గౌడ్, అడ్వొకేట్ పరైపాటి యుగేందర్,ఆకుల వెంకటేశ్వర్లు, లీడి. ఆయాజ్,మలిపెద్ది మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు జినుకల కనకయ్య, బుషిపాక రమేష్,మహిళ కాంగ్రెస్ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, కుర్మిళ్ల ప్రమీల,చింత సోమనర్సమ్మ,పల్లెర్ల వెంకన్న, చేతరాసి వీరస్వామి, కస్తూరి వీరస్వామి,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, మెంట నగేష్, మెంట సురేష్, బొల్లెపల్లి శ్రావణ్, అన్నెపు సతీష్, గొలుసుల కొండయ్య, అలకుంట్ల శ్రీను, దొండ శ్రీశైలం, గొలుసుల అవిలయ్య, తదితరులు పాల్గొన్నారు.....

## ఎన్నికల్లో ఇచ్చిన హామీల నెరవేర్చాలని గొర్రెల కాపరులు ఐక్యంగా పోరాడాలి

భువనగిరి, మే 22 ప్రభాతవార్త :

ఎన్నికల ముందు గొరెల పంపిణీ పథకంలో నగదు బదిలి చేస్తామని మాట తప్పిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై గొరెల, మేకల పెంపకం దారులు,గొల్ల కురుమలు ఐక్య పోరాటాలు నిర్వహించాలని జిఎంపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ పిలుపునిచ్చారు.గురువారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో గొరెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ హాజరై మాట్లాడుతూ గత ఎన్నికల ముందు గొరెలకు బదులు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో నగదు జమ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముగిసి ఏడాదిన్నర అయినప్పటికీ ఇచ్చిన హామీని అమలులో చేయడంలో విఫలమయిందని విమర్శించారు.ఇచ్చిన వాగ్దానం మేరకు విధి విధానాలు రూపొందించి వెంటనే నగదు బదలీ రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. చనిపోయిన జీవాలకు పది వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం,చనిపోయిన గొరెల కాపరులకు పది లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.జిల్లాలో గొరెల దొంగతనాలను అరికట్టేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.గొరెల పంపిణీలో నగదు బదిలీ అమలు చేయకపోతే రాబోయే కాలంలో గొర్రె కాపర్లు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహ్మ,ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు,ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం,సహాయ కార్యదర్శి కొండె శ్రీశైలం పాల్గొన్నారు.

## రైతులకు తప్పనిసరిగా న్యాయం చేకూరుస్తాం.

..రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి భువనగిరి, మే 22 ప్రభాతవార్త: తుర్కపల్లి మండలం గంధ మల్ల రిజర్వాయర్ కొరకు తీసుకుంటున్న భూములకు రైతులకు ఆమోదితమైన మార్కెట్ రేట్ ను చెల్లించేందుకు ప్రభుత్వం తప్పక నిర్ణయం తీసుకుంటుందని, రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆందోళన చెందరాదని అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి తెలిపారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి తో కలిసి సంబంధిత అధికారులతో తుర్కపల్లి మండల రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా 14 మంది రైతులు తమ ప్రజాభిప్రాయాలను తెలియజేశారు.ఎంతోకాలంగా భూమిని నమ్ముకుని బతుకుతున్నామని ,వ్యవసాయ పనులు తప్ప తమకు వేరే పనులు తెలియవని, తాము రిజర్వాయర్ నిర్మాణానికి ఏమాత్రం వ్యతిరేకులం కాదని, అధికారులు ప్రజాప్రతినిధులు తమకు అండగా నిలిచి న్యాయం చేకూర్చాలన్నదే తమ అభిప్రాయం అన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. రైతులు అధైర్య పడవద్దని ప్రభుత్వం తప్పకుండా న్యాయం చేస్తుందన్నారు. రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.ఈ సమావేశంలో తుర్కపల్లి మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలలుగా తెరువని పశు వైద్యశాల

ఆత్మకూరు(ఎం) మే 22 ప్రభాతవార్త:

పశు వైద్యశాల ఆసుపత్రిలో డాక్టర్ల పనితీరు ఇష్టారాజ్యంగా సాగుతోందన్ని బిజేపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి అన్నారు. గురువారం మండలంలోని పారుపల్లి గ్రామంలో పశు వైద్యశాల సిబ్బందిని అడిగేవారు లేరన్న ధీమాతో విధులు ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూగజీవులకు ఏదైనా సమస్య వస్తే పశువులను పశు వైద్యశాలకు తీసుకువెళ్లామంటే రెండు నెలలు అయినా డాక్టర్ ఆసుపత్రికి రాకుండా పశు వైద్యశాల తలుపులను తెరవడం లేదన్నారు. దీంతో రోగాల బారినపడిన పశువులను చికిత్స కోసం వచ్చిన వాటి యజమానులు డాక్టర్ కోసం గంటల తరబడి ఆసుపత్రి వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి గ్రామంలో నెలకొందన్నారు. ఈ పరిస్థితి కొన్ని నెలలుగా జరుగుతోందని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని పాడి రైతులు పశువుల చికిత్స కోసం ఈ పశువైద్యశాలకు వస్తుంటారు. ప్రతిరోజు ఉదయమే పశువుల చికిత్స కోసం పశు వైద్యశాలకు వచ్చిన కాపరులు పడిగాపులు కాసి డాక్టర్ రాకపోవడంతో, ప్రవేటు డాక్టర్లనే సంప్రదించవలసిన పరిస్థితి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి సంబంధిత డాక్టర్ తో మాట్లాడి స్థానికంగా ఉండే విధంగా చర్యలు తీసుకొని, రైతులకు న్యాయం చేయాలని కోరారు.